



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 11 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 326 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## డ్రగ్స్‌పై పోరులో యువత చురుకుగా ఉండాలి



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తెస్తాం
- అందుకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం
- జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు
- ఉస్మానియా ఆస్పత్రికి కొత్తభవనం నిర్మాణం
- కృత్రిమ మేధతో ప్రజల జీవన స్థితిగతుల మార్పు
- హామీలకు గత తప్పులు.. అప్పులు అడ్డంకి కావు
- అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క
- శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్










**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఇందుకోసం ఎన్ని త్యాగాలు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత పాలకులు ప్రణాళిక, హేతుబద్ధత లే కుండా చేసిన అప్పులు.. ప్రస్తుతం పెద్ద సవాళ్లుగా మారాయని, సహేతుక కార్యాచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి తొలి బడ్జెట్‌ను ఓటాన్ అకౌంట్ రూపంలో శనివారం శాసనసభలో ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క దీనిని ప్రవేశపెట్టి బడ్జెట్ ప్రసంగం చేశారు. 123 అంశాలతో ప్రముఖ తత్త్వవేత్తలు, రాజనీతి శాస్త్రజ్ఞులు, విద్యావేత్తల సూచనలు కలగలిపి బడ్జెట్‌ను ప్రసంగం సాగింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అయిష్టంగానే ప్రవేశపెడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టిన తర్వాత రాష్ట్రానికి ఎంత మేరకు కేటాయింపులు ఉంటాయనేది పరిగణనలోకి తీసుకొని పూర్తి బడ్జెట్ పెడతామని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకొని.. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వాం

# 13 నుంచి ప్రజా ఉద్యమం

- కాంగ్రెస్ చేతకానితనంవల్లే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు
- తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెట్టిన రేవంత్
- జలహక్కులు కాపాడేందుకు పెద్దఎత్తున తరలిరండి
- 'చలో నల్లగొండ' సభను విజయవంతం చేయండి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు అవగాహన లేదు
- రాజకీయ దురుద్దేశంతోనే బురద చల్లుతున్నారు
- మేడిపండులా రాష్ట్ర బడ్జెట్.. హామీలన్నీ గాలికి..
- ఆరు గ్యారెంటీలకు రూ.1.25 లక్షల కోట్లు కావాలి
- బడ్జెట్‌లో ప్రభుత్వం ఇచ్చింది రూ.53 వేల కోట్లే
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 10

తెలంగాణ జల హక్కులను కృష్ణా బోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని, హైదరాబాద్‌లో ప్రతి నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

శనివారం తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల సమావేశంలో, సికింద్రాబాద్‌లో సనత్‌నగర్ నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ విజయోత్సవ సభలో కేటీఆర్ మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీగా మొదటి ప్రజా ఉద్యమం ఇదేనని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన హక్కులను కాపాడుకున్నామని, కేవలం రెండు నెలల వ్యవధిలోనే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి నిర్వాకంతో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను



# ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది

## ప్రధాని నరేంద్ర మోదీ



మానవజాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజున ప్రధాని లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయన్నారు. సంస్కరణలు తీసుకురావడం, పనులు చేయడం, కళ్ల ముందు మార్పు రావడం చాలా అరుదు అన్నారు. 17వ లోక్‌సభకు అవసరమైన ఆశీర్వాదాలను దేశం కొనసాగిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ పలు సందర్భాల్లో సరదాగా మాట్లాడే వారని.. ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లా ముఖం ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందన్నారు.

అనేక సందర్భాల్లో స్పీకర్ సభను స్ఫూర్తివంతంగా నడిపించారన్నారు. ఓపికగా, విజ్ఞతతో సభను నడిపించారని.. అందుకు రుణపడి ఉంటానన్నారు. ప్రధాని మోదీ ఐదేళ్లలో మానవ జాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొందన్న ఆయన.. ఎవరు బతుకుతారు.. ఎవరు బతకగలరు.. ఎవరైనా ఎవరినైనా కాపాడగలరో లేదో.. అనే పరిస్థితి ఎదురైందంటూ కరోనా పరిస్థితులను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో సభకు రావడం కూడా రిస్క్‌తో పని అన్న ప్రధాని.. ఆ సమయంలోనూ సభా కార్యక్రమాలను నిర్వహించారంటూ ప్రశంసించారు. కొవిడ్ సమయంలో ఎంపీ ఫండ్స్‌ను విడిచిపెట్టే ప్రతిపాదన వచ్చిన సమయంలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారంటూ

# ఆర్టీసీ బలోపేతానికే మహాలక్ష్మి పథకం

- ఉద్యమంలో కార్మికుల పాత్ర కీలకం
- అందుబాటులోకి100 కొత్త బస్సులు
- 90 ఎక్స్‌ప్రెస్, 10 ఏసీ బస్సులు
- లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కేసీఆర్ బస్సులు కాంగ్రెస్ జెండా

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:**

ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ప్రభుత్వం మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తీసుకొచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేదర్ విగ్రహం వద్ద శనివారం 100 కొత్త ఆర్టీసీ బస్సులకు జెండా ఊపి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార, ఇతర మంత్రులతో కలిసి సీఎం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన


మిగతా 2లో..




## తెలంగాణలో భారీగా

# ఎమ్మార్వోల బదిలీ !

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో అధికారుల బదిలీలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు అధికారులను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 132 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లో ఎమ్మార్వోల బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్టీజోన్-1లో 84 మంది, మల్టీజోన్-2లో 48 మంది ఎమ్మార్వోలను బదిలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్ లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. కాగా ఒకే చోట మూడేళు పనిచేసేవారు.. సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తోన్న వారిని బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీ చేపట్టింది.




# హర్యానాలో మొబైల్ ఇంటర్నెట్ బంద్



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

సమగ్ర అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తామని, కాళేశ్వరం లాంటి నిరర్థక ప్రాజెక్టులను పెంచుకుంటూ పోమని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ వ్యయం రూ.2,75,891 కోట్లుగా ఉంటుందని, రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా ప్రతిపాదించారు. ప్రసంగపాఠం ఆయన మాటల్లోనే..

నిస్సహాయులకు సాయం చేయడమే లక్ష్యం..

'అందరి కోసం మనమందరం' అనే స్ఫూర్తితో చిరకాల ప్రజల ఆకాంక్షలు తీర్చుకోవడానికి సరైన వేదిక ఇప్పుడు దొరికిందనే భావన ప్రజల్లో కలుగుతోంది. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలనేది మా కృతనిశ్చయం. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతటి సాహసమైనా చేస్తాం. ఎంతటి కష్టాన్నైనా భరిస్తాం. ప్రజలకు నిజమైన ప్రతినిధులుగా ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని మాటిచ్చాం. నిర్బంధాలు, నియంతృత్వ ధోరణులు ఉండవని చెప్పాం. ప్రజా సంక్షేమ కోసం ఆరు గ్యారంటీలు ప్రకటించాం. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలకు చట్టబద్ధత కల్పించే ఫైలుపై సీఎం తొలి సంతకం చేశారు. ఇదే మా సంకల్పానికి, చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్ర క్లిష్ట పరిస్థితులను ఇదివరకే శ్వేతపత్రం ద్వారా సవివరంగా వెల్లడించాం. గత పాలకుల నిర్వాకంతో ధ నిక రాష్ట్రం కాస్తా పూట గడవడం కూడా కష్టమనేంత కనిష్ఠ స్థాయికి చేరింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ప్రజలకు ఏ మాత్రం మేలు చేయని ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు. దీంతో ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దళితబంధుకు రూ.17,700కోట్లు కేటాయించినా.. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి మేం దుబారా ఖర్చులు తగ్గించాం. గతానికి భిన్నంగా, వాస్తవానికి చేరువగా రాబడులు అంచనా వేసి, కేటాయింపులు చేశాం.

%ఎబసస్త్రవ్.యజూస్త్ర

%ఆరు హామీల కోసం రూ.53196 కోట్లు..

ఆరు హామీలను అమలు చేయడానికి ఈ బడ్జెట్‌లో రూ.53,196కోట్లు ప్రతిపాదించాం. హామీల అమలు విధివిధానాలు ఖరారయ్యాక పూర్తి నిధులు కేటాయిస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.300కోట్లను ఆర్టీసీకి కేటాయించనున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొందే సీలింగ్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. చెల్లింపులు నిరంతరం చేస్తాం. గృహజ్యోతి కింద రూ.500కు సిలిండర్‌తోపాటు 200యూనిట్ల దాకా వినియోగానికి ఉచితంగా విద్యుత్తు అందిస్తాం. ఈ విద్యుత్తు కోసం రూ.2,418 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. రైతాంగానికి 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్తు అందిస్తాం. ఇందుకోసం డిస్కమ్‌లకు రూ.16,825 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. రాష్ట్ర నిధులతోపాటు కేంద్ర నిధులను కూడా వినియోగించుకొని కాకతీయ టెక్స్‌టైల్ పార్కును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళతాం. రెండు లెదర్ పార్కులను కూడా అభివ ృద్ధి చేస్తాం. రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తాం. డ్రైపోర్టులను అభివృద్ధి చేస్తాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి వీలుగా కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)ను ఉపయోగించుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ పరిశ్రమల విస్తరణ కోసం అమెరికాలోని ఐటీ సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు చేస్తున్నాం. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో రూ.35,752 కోట్లు వెచ్చించినా.. గ్రామాలకు పూర్తిస్థాయిలో సురక్షిత మంచినీరు అందలేదు. స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోకుండా సుదూర ప్రాంతాల నుంచి పైప్‌లైన్ల ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడంతో ఖర్చు ఎన్నో రెట్లు పెరిగి.. సమస్యలు తలెత్తాయి. దీనివల్ల కాంట్రాక్టర్లే లాభపడ్డారు. రానున్న రోజుల్లో మిషన్ భగీరథను ప్రక్షాళన చేస్తాం. వైద్యరంగానికి ఈ బడ్జెట్‌లో రూ.11,500 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవన నిర్మాణం చేపడతాం. నిమ్స్ విస్తరణ, సూపర్ స్పెషాలిటీతోపాటు ఇతర ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తాం.

మూడు జోన్లుగా రాష్ట్రం

హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా మారుస్తాం. హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. మూసీ ప్రక్షాళనతో పాటు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలుపెట్టాం. హైదరాబాద్ మెడలో అందమైన హారంలాగా మూసీనదిని తీర్చిదిద్దుతాం. దీనికోసం రూ.1000 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం. రైతుబంధు పథకంతో పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారు. సాగుచేయని, సాగుకు పనికిరాని కొండలు, గుట్టలు, చివరికి రోడ్లు ఉన్న స్థలానికీ రైతుబంధు సాయం అందించారు. ఇకపై సాగుచేసే భూములకే రైతుభరోసా కింద సాయం చేస్తాం. ఎకరానికి రూ.15వేల చొప్పున అందిస్తాం. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తాం. రైతులకు రూ.2 లక్షల దాకా రుణమాఫీ కోసం త్వరలోనే కార్యాచరణ చేపడతాం. ప్రతి పంటకూ మద్దతు ధర కల్పిస్తాం. బెంగాల్‌లో అమలవుతున్న పంటల బీమాను అధ్యయనం చేసి అమలు చేస్తాం. కౌలు రైతులకు కూడా బీమా అందిస్తాం. రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణ పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. ధరణిపై కమిటీ వేశాం. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లేన్ రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తాం. రీజినల్ రింగురోడ్డుకు భూసేకరణకు నిధులు కేటాయించి, పనులు చేస్తాం.

తత్వవేత్తల సూక్తులతో 82 నిమిషాల ప్రసంగం

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం 82 నిమిషాలపాటు సాగింది. నిర్దేశిత షెడ్యూల్‌కు ఆరు నిమిషాల ముందే ఉదయం 11:54 గంటలకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూట్‌కేసుతో సభలోకి వచ్చారు. అయితే సభ్యులు నిర్ణీత సమయంలోగా రాకపోవడంతో రెండు నిమిషాలు ఆలస్యంగా బడ్జెట్ ప్రసంగం ప్రారంభమైంది. భారత రాజ్యాంగ పీఠికను గుర్తు చేసుకుంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం.. పలువురు తత్వవేత్తలు, రాజనీతి శాస్త్రజ్ఞుల సూక్తులతో కొనసాగించారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే డిప్యూటీ సీఎంను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. సభను సోమవారం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. కాగా,మండలిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. తొలుత.. సభలోకి ప్రవేశించగానే బీఆర్ఎస్ సభ్యుల సీట్ల వద్దకు వెళ్లి సంప్రదాయంగా కలిశారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ మూడో రోజు కూడా బడ్జెట్ సమావేశాలకు హాజరు కాలేదు. శనివారం శాసనసభకు కేసీఆర్ వస్తారన్న ప్రచారం జరిగినా.. ఆయన రాలేదు.

# 13 నుంచి ప్రజా ఉద్యమం

సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వానికి తాకట్టు పెట్టారని కేటీఆర్ విమర్శించారు. సీఎంకు క్రిమినల్ ఆలోచనలు తప్ప ఇంకొకటి లేవని మండిపడ్డారు. 13న నల్లగొండలో నిర్వహించే సభకు కృష్ణా బేసిన్‌లో ఉండే జిల్లాల ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్‌కు అవగాహన శూన్యం

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కట్టిందే తామని, మళ్లీ తాము వెళ్లి చూడాల్సిన పనిలేదని, ఆ ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాల్సింది కాంగ్రెస్‌వాళ్లేనని చురకలంటించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయిన కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి తెలుసుకోవాలనుకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెళ్లి నేర్చుకోవచ్చని సూచించారు.

కాళేశ్వరం నీటితో పండించిన పంటల వల్లే నేడు తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందని చెప్పారు. మేడిగడ్డ వద్ద జరిగిన చిన్న తప్పును పట్టుకొని మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందనే కుటిల ప్రయత్నం చేస్తే అది సూర్యుడి మీద ఉమ్మేసినట్టే అని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును భ్రష్టు పట్టించాలని చూస్తే అది కాంగ్రెస్ అమాయకత్వమేనని ఎద్దేవా చేశారు. ఎకడైనా తప్పు జరిగితే బయటపెట్టాలని, ఏ విచారణకైనా తాము సిద్ధమని స్పష్టంచేశారు.

మేడిపండులా బడ్జెట్

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా, ఓ మేడిపండు లాగా ఉన్నదని కేటీఆర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ.53 వేల కోట్లు కేటాయించారని విమర్శించారు. మహాలక్ష్మి పథకానికే ఏటా రూ.53 వేల కోట్లు కావాలని, రైతు రుణమాఫీకి రూ.39 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.24 వేల కోట్లు కలిపితే రూ.1.25 లక్షల కోట్లు దాటిపోతుందని తెలిపారు.

ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఆశించేది చిల్లర మాటలు, డ్రామాలు కాదని.. ఇచ్చిన 420 హామీలు ఎప్పుడు నేరవేర్చుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. శిశుపాలుడు కూడా 100 తప్పులు చేసే దాకా కృష్ణుడు ఊరుకున్నాడని, మనం కూడా వంద రోజుల్లో వారు ఇచ్చిన హామీలు నేరవేర్చకపోతే ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

టీఎస్ తీసేసి టీజీ పెట్టడం, తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్ తీసేయటం వంటి చిల్లర పనులు మాని ప్రజలు ఆశించే పనులు చేయాలని సూచించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

సమావేశాల్లో మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుగౌడ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద్, అరికపూడి గాంధీ, దానం నాగేందర్, ముఠా గోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 2 లక్షల ఉద్యోగాలేవి.. భృతి హామీ ఏమైంది?..

### నిరుద్యోగుల ఆశలను నీరుగార్చిన బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయమే లేదు.. నిరుద్యోగ యువతకు నెలనెలా నిరుద్యోగ భృతి ప్రస్తావనే రాలేదు.. బీఆర్ఎస్ సర్కారుకు ఉన్న చిత్తశుద్ధిలో కొంతైనా కాంగ్రెస్‌కు లేదని నిరుద్యోగులు కాంగ్రెస్ సర్కారుపై భగ్గుమంటున్నారు. పైరెండు అంశాలను బడ్జెట్‌లో చేరుస్తారని భావించిన నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశనే మిగిల్చింది. శనివారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో ఎప్పటిలాగే తన నైజాన్ని బయటపెట్టుకుందని పలువురు పెదవి విరుస్తున్నారు.

%ఎఱసవశీ ్రాశ్రీఖఎవతీ ఱం శ్రీశ్రీఖసఱఅస్త్ర.
్రాశ్రీఖఎఖఅఎబ్వ
ఖీబశ్రీశ్రీంఎతీవవఅ

%ఎన్నికల సమయంలో ఉద్యోగాలు, నిరుద్యోగ భృతిని ప్రధాన అజెండాగా చేసుకుని ముందుకెళ్లిన ఆ పార్టీ.. తర్వాత ఆచరణలో మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. బీఆర్ఎస్ సర్కారు గత బడ్జెట్ సమయంలో భవిష్యత్తులో భర్తీ చేయబోయే ఉద్యోగులకు ప్రతినెలా వేతనాల బడ్జెట్‌నూ ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధిని చాటుకున్నది. ఉద్యోగాల భర్తీ చేసిన తర్వాత కొత్తగా ఉద్యోగాల్లో చేరే వారి సంఖ్య, వారికి ప్రతినెలా ఇవ్వబోయే వేతనాలను అంచనా వేసి వెయ్యి కోట్లను నాటి బడ్జెట్‌లో ప్రతిపాదించింది. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల హామీతో అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ ఎంతో ముందుచూపుతో ఉంటుందని అందరూ ఆలోచించారు. అదంతా ఒట్టిదేనని తేలింది. దీంతో నిరుద్యోగుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన వ్యక్తమవుతున్నది.



## ఆర్టీసీ బలోపేతానికే మహాలక్ష్మి పథకం

మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొత్తగా అందుబాటులోకి వస్తున్న ఈ 100 బస్సుల్లో 90 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయని, శ్రీశైలం నడిపేందుకు 10 ఏసీ రాజధాని బస్సులను తొలిసారిగా సంస్థ ప్రవేశపెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆర్టీసీ సిబ్బందికి పెండింగ్ బకాయిలను పరిష్కరించేందుకు రూ.280 కోట్ల నిధులను విడుదల చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి పథకం కింద 60 రోజుల్లో 15.21 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణానికి చెందిన రూ.535 కోట్ల చెక్కును మహిళలతో కలిసి ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక, ఎమ్మెల్యేలతోపాటు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే కొత్త బస్సులకు ఆర్డర్లు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ ఘనతగా చెప్పుకుంటున్న మరో కార్యక్రమం గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మరోసారి రుజువైంది. శనివారం హైదరాబాద్‌లో సీఎం, మంత్రులు అట్టహాసంగా ప్రారంభించిన 100 బస్సులను బీఆర్ఎస్ హయాంలోనే గత ప్రభుత్వం కొనుగోలు చేసింది. కొత్తగా 1,500 ఆర్టీసీ బస్సులకు ఆర్డర్లు ఇచ్చి, బడ్జెట్ కేటాయింపులు జరిపి, టెండర్లు పూర్తిచేసుకొని, కొత్త బస్సులను దశలవారీగా ప్రారంభించాలని నాడే ఆర్టీసీ నిర్ణయించింది. బస్సుల నిర్మాణం పూర్తయి, వాటిని ప్రారంభించేందుకు ఆర్టీసీ సిద్ధమైన తరుణంలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో కొత్త బస్సుల ప్రారంభోత్సవం నిలిచింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్డర్లతో వచ్చిన ఆర్టీసీ బస్సులను ప్రస్తుత ప్రభుత్వం ప్రారంభించింది.

మేడారం జాతరకు 6 వేల ప్రత్యేక బస్సులు: సజ్జనార్

మేడారంలో జరగనున్న సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం ఈ నెల 18 నుంచి 25 వరకు టీఎస్‌ఆర్టీసీ 6 వేల ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతుందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌సజ్జనార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6, 6.30 గంటలకు హైదరాబాద్ జేబీఎస్ నుంచి, 7 గంటలకు ఎంజీబీఎస్ నుంచి బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. మేడారం నుంచి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి, 2.30, 3.00 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని, పెద్దలకు రూ.550, చిన్నారులకు రూ.310, సూపర్ లగ్జరీ బస్సుల్లో పెద్దలకు రూ.750, చిన్నారులకు రూ.450, ఏసీ బస్సుల్లో పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750 చొప్పున చార్జీలు ఉంటాయని ఎండీ సజ్జనార్ తెలిపారు.



## ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది

కృతజ్ఞతలు తెలిపారు.

దేశ ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని, సమాజానికి విశ్వాసం కల్పించేందుకు ఎంపీలు తమ జీతాలను 30శాతం తగ్గించాలని నిర్ణయించారన్నారు. కొత్త పార్లమెంటు భవనం కావాలని అందరూ చర్చించుకున్నారని.. కానీ మీ నాయకత్వమే ఈ పనిని ముందుకు తీసుకెళ్లిందన్న ఆయన.. దాని ఫలితమే నేడు దేశానికి కొత్త పార్లమెంటు భవనం వచ్చిందన్నారు. పార్లమెంటు కొత్త భవనంలో సెంగోల్‌ను వారసత్వ సంపదగా నిలిపేందుకు, స్వాతంత్ర్య తొలి క్షణాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారన్నారు. ఇది భారతదేశం రాబోయే తరాలను స్వాతంత్ర్యం తొలినాటి క్షణాలతో ఎల్లప్పుడూ అనుబంధంగా ఉంచుతుందన్నారు.

ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగిందని.. ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమన్నారు. ఏడు సెషన్లు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని.. రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తొలి సెషన్‌లో ఉభయ సభల్లో 30బిల్లులు ఆమోదం పొందాయని.. ఇది రికార్డు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సంబురాలు చేసుకునే అవకాశం రావడం మనందరి అదృష్టమన్నారు.

## హర్యానాలో మొబైల్ ఇంటర్నెట్ బంద్

రైతుల ఆందోళనపై ఆంక్షలు

చండీగఢ్, ఫిబ్రవరి 10: హర్యానా ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఆంక్షలు విధించింది. ఈ నెల 13న రైతులు చేపట్టిన 'ఢిల్లీ ఛలో' ఆందోళనను పురస్కరించుకుని శాంతి భద్రతల సమస్య ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో వీటి నిషేధాన్ని అమలు చేయాలని శనివారం ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం అంబాల, కురుక్షేత్ర, కైతల్, జింద్, హిసార్, ఫతేహాబాద్, సిర్సా జిల్లాల్లో ఈ నెల 11వ తేదీ ఉదయం 6 నుంచి 13వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్ సేవలను నిలిపివేస్తారు. కాగా, తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సుమారు 200 రైతు సంఘాలు ఢిల్లీకి మార్చ్ నిర్వహించనున్నాయి.

## డ్రగ్స్‌పై పోరులో యువత చురుకుగా ఉండాలి

మల్కాజ్గిరి,: డ్రగ్స్‌పై పోరాటంలో యువత యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేయాలని ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య అన్నారు. ఇవ్వాల (శనివారం) రాత్రి హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో రాచకొండ భద్రతా మండలి, రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో మత్తు పదార్థాల దుర్వినియోగం, నిరోధక సదస్సు%--%2024ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) డైరెక్టర్.. ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్స్, ఇతర నిషేధిత సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్యతోపాటు భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో తెలిపారు.

అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డ్రగ్స్ పై పోరును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుప్రసంగిస్తూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్ ని ఉపయోగించవద్దని కోరారు. అన్ని కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. డ్రగ్స్ అలవాటు చాలా దారుణమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది అధికారులు, ఇతర విజయవంతమైన వ్యక్తులు తమ జీవితంలో ఏదైనా సాధించడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొన్నారనే విషయాన్ని వివరించారు.

## గ్యారెంటీ లేని బడ్జెట్.. హామీలు అమలు చేస్తామనుడే తప్ప పైసా ఇవ్వని సర్కార్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఎన్నికల వేళ, ఆ తర్వాత ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పదే పదే ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం మాట నిలుపుకోలేకపోయింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వేసిన అంచనాలకు, కేటాయింపులకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్తున్నా.. అందులోని అంశాలు కలిపితే మొత్తం దాదాపు 16 హామీలు ఇచ్చింది. ఇందులో రెండు అంశాలు మినహా మిగతా 14 ఆర్థికంగా ముడిపడి ఉన్నవే. వీటిని అమలు చేయాలంటే ఏటా సుమారు రూ.1.70 లక్షల కోట్ల మేర అవసరం అవుతాయని గతంలో ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకొన్నది. అంటే డిమాండ్‌లో 31 శాతం మాత్రమే ప్రతిపాదించింది.

ఒకవేళ అన్ని అంశాలు కాకుండా దశలవారీగా అమలు చేయాలని ప్రభుత్వం భావించినా.. ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా అమలు చేయాల్సిన హామీలకే సుమారు రూ.82 వేల కోట్లు అవసరమని నిపుణులు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తుండగా, రూ.500కే సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను బడ్జెట్‌లో ప్రకటించింది. రైతులకు రూ.15 వేల పెట్టబడి సాయం, రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు, పంట బోనస్, ఆసరా పెన్షన్లు 4 వేలకు పెంపు వంటివి తప్పనిసరిగా ఈ ఏడాదే అమలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వీటి అమలుకు సుమారు రూ.82 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా. అంటే దాదాపు రూ.30వేల కోట్ల మేర కేటాయింపులను తగ్గించింది.



# ఆర్.జి 1 ఏరియా జి.డి.కే సి.యస్.పి.ఏరియా వర్క్ షాఫ్ ఏరియా హాస్పిటల్,ఆర్.సి.ఓఎ క్లబ్ లలో "మల్టి డిపార్ట్ మెంటల్"సమావేశం

**ఆర్ జి 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:**
ఆర్.జి.1 ఏరియా జీడికే సి ఎస్ పి ఏరియా వర్క్ షాప్ ఏరియా హాస్పిటల్ ఆర్ సి ఓ ఏ క్లబ్ లలో శనివారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించారు.ఈ సమవేశాలు వారం రోజులుగా నిర్వహించి ఆర్..సి. ఓ. ఏ క్లబ్ లో శనివారం ముగింపు వేడుకలు నిర్వహించారు.మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంకు ముఖ్య అతిదిగా ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ హాజరయి వివిధ అంశాళ గురించి వివరించారు.ఈ సమావేశంలో అన్ని డిపార్ట్మెంట్ అన్ని షిప్టుల సూపర్ వైజర్లకు,ఉద్యోగులకు అవగాహానా కల్పించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ (చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పై"మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం"నిర్వహించుకోవటం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ఆర్.జి.1ఏరియా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ, మన గని, మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం నిర్వహిచడం ద్వార తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సంస్థపై అంకితభావం,సమిష్టి కృషితో నాణ్యత,ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు సంస్థను ముందుకు తిసుకుపోదాం అనే నినాదంతో కంపెని వ్యాప్తంగా ఇట్టి సమావేశాలను నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యతతో,రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను ప్రణాళికల ద్వార సాధిస్తే సంస్థ లాభాల భాటలో పయనిస్తుందని తెలిపారు.సంస్థ పురోభివృద్ధిలోదూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని తెలిపారు. భూగర్భ గనులలో యంత్రాల వినియోగ సమయం పెంపొందించినప్పుడే కంపెనీకి వ్యయం తగ్గి లాభాలు చేకూరుతాయని సూచించారు.ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందు నా యంత్రాలను సరైన సమయం వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు.
మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించారు.ఉత్పత్తి ఉత్పాదకత,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు.
ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికలగురించి వివరించారు.కంపెని చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు అధికార ప్రతినిది వివరించారు.బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరుచుటకు చేపట్టవలసిన ప్రణాళికలు,నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ప్రమాద రహిత సింగరేణిగా "జీరో హార్మ్" సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవలో వివరించారు.
ఈ కార్యక్రమంలో కమిటి అధికారులు ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏరియా ఇంజనీరు రాంమూర్తి,ఏజీ.ఎం ఐ.ఈ.డి ఆంజనేయులు,డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి,అధికారులు రాజన్న, శ్రవణ్ కుమార్, దాసరి శ్రీనివాస్,మదన్ మోహన్,ఏరియా హాస్పిటల్ డివై. సియం.వో కిరణ్ రాజ్ కుమార్, మేనేజర్ రమేష్ బాబు,శివనారాయణ,నాగేశ్వరావు, సారంగపాణి,పద్మ, క్రాంతి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు వాక్యాలను ఖండిస్తున్నాం కాంట్రాక్టు లెక్చరర్లు

**సూర్యాపేట/ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):**
గత ప్రభుత్వం చేసినటువంటి మోసం వల్లే ఈరోజు మేము కాంట్రాక్టు ఉద్యోగులుగా మిగిలిపోయాము ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు వేతనాలు ఆగలేదు అని తెలియజేస్తున్నాము,వేతనాల కొరకు మేము ఎవరిని ఆశ్రయించలేదు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మాకు సక్రమంగానే వేతనాలు వస్తున్నాయి .కావాలనే హరీష్ రావు మాపై ప్రభుత్వానికి వ్యతిరేక భావం ఏర్పడేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బి ఆర్ ఎస్ కార్యకర్తలుగా పని చేసిన వారికి మాత్రమే రెగ్యులరైజ్ చేసి , మిగతా వారిని అసంబద్ధమైన విధానాలను చూపి మమ్మల్ని ఈరోజు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మిగిల్చిన ఘనత హరీష్ రావుది అనే విషయాన్ని తెలియజేస్తున్నాం. ఆయనకు కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు బాగోగుల గురించి మాట్లాడే అర్హత లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

## రామాపురం రోడ్డులో డ్రైనేజీ గుంతను పూడ్చాలి



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫెబ్రవరి 10 (అక్షరం న్యూస్):-**
నేరేడుచర్ల టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ నాయకులు రామాపురం రోడ్డులో మురికి కాల్వ కోసం రోడ్డు తవ్వి పనిచేయకుండా వదిలి వేసిన డ్రైనేజీ గుంతను సందర్శించడం జరిగింది . రోడ్డుకు అడ్డంగా గుంతను తీసి నెల రోజులు దాటినా సంబంధిత కాంట్రాక్టర్ పని మొదలు పెట్టకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడడం జరుగుతుంది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఒక వ్యక్తి గుంతలో పడి ప్రమాదం జరిగిన కూడా మళ్లీ అదే విధంగా గుంత తీసి పనిచేయకుండా వదిలేయడం జరిగింది. కావున సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డును సరి చేయగలరని భారతీయ జనతా పార్టీ తరపున కోరడం జరిగింది . దీనిలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొనతం నాగిరెడ్డి, కార్యదర్శి రాజేష్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఏమి రెడ్డి శంకర్ రెడ్డి ,కాలం నాగయ్య, కాల్వ సైదులు ,ఎడవల్లి సైదిరెడ్డి, వెన్నం సురేష్ ,రఘునాథ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## మంత్రి శిలాఫలకాలను ధ్వంసం చేయడం హెయమైన చర్య




**రాజన్నసిరిసిల్ల జిల్లా /ఎల్లరెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /ఫిబ్రవరి : 10**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట లో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవ శిలాఫలకాలను ధ్వంసం చేయడం హెయమైన చర్య అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే విధంగా ప్రయత్నం చేస్తున్న తమ ప్రభుత్వ విధానాలను ఓర్వలేకనే కొంతమంది ఇతర పార్టీల నాయకులు పనికొట్టుకుని విధ్వంసానికి దిగడం అన్యాయం అన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాలను మంత్రి కేటీఆర్ ఓర్వలేకనే ఆయన అనుచరులు ఇలా చేయడం జరుగుతుందన్నారు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోకుంటే తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి నాయకులు మర్రి శ్రీనివాసరెడ్డి కృష్ణమూర్తి రాజేందర్ రాజు నాయక్ ఏలూరి రాజయ్య చిన్నబాబు వంగ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు తాజా మాజీ సర్పంచ్ బియ్యం పంపిణీ

### - ఘనంగా వివాహ దినోత్సవ వేడుకలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు వివాహ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 15 మంది నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడే బియ్యం, నిత్యవసర సామాగ్రిని అందించారు. ప్రభుత్వ, అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు అందించారు. సెంటినరీ కాలనీ స్టేడియంలో వాలీబాల్ క్రీడాకారులు సీనియర్ పాత్రికేయుడు పీవీరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పలువురు కేకులు కట్ చేసి శాలువాలతో సత్కరించారు. రామగిరి పాత్రికేయులు కేకు కట్ చేసి సన్మానించారు.



## కిషన్‌దాస్ పేటకు హెల్త్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు.

**-16 లక్షల రూపాయలతో సబ్ సెంటర్ నిర్మాణం**
**-స్థల పరిశీలన చేసిన గ్రామస్థులు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /ఫిబ్రవరి :10**
ఎల్లారెడ్డి పేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేట కు 16 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా అట్టి నిర్మాణం కిష్టంపల్లి లో నిర్మాణం చేయడానికి కిష్టంపల్లి లో గ్రామస్థులతో కలిసి ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ తో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం తో కిషన్ దాస్ పేట మరియు కిష్టంపల్లి వాసులకు వైద్యం అందుబాటులోకి రానుందని కిషన్ దాస్ పేట మరియు కిష్టంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నిధుల కేటాయింపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మ రెడ్డి కి,తాజా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి కి తాజా మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్,కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి,తాజా మాజీ వార్డు సభ్యులు ద్యాగం లక్ష్మీ నారాయణ, కిష్టంపల్లి వాసులు పేంజర్ల సత్తయ్య యాదవ్,గుడి విఠల్ రెడ్డి,పయ్యావుల రాజు యాదవ్,పయ్యావుల దేవయ్య యాదవ్,గుడి సత్యం రెడ్డి,జీడి రాజు యాదవ్,మొగుళ్ళ బాలయ్య కాంట్రాక్టర్ రాదారపు శంకర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది

### -బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి10/అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో ప్రజా పాలన అభాసుపాలైందని కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు తేడా లేకుండా పోయిందని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా ఒక కారణం. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు. రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు పెట్టారు.వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి.మిగిలిన రూ. 16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు..? కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు.రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరం..కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు.

## మైనారిటీలను విస్మరించిన బడ్జెట్

**-మైనార్టీలకు డిగ్రీ కళాశాల ఏది?**
**-మైనార్టీలకు స్టడీ సర్కిల్ జాడేది..?**
**- మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ**
**-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ధ్వజం..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్**
శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో మైనారిటీలకు కేవలంరూ.2262 కోట్లను కేటాయించి, రాష్ట్రంలోని మైనారిటీలకు నిరాశకు గురి చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల కన్న మైనారిటీలు నేటి సమాజంలో దీనస్థితిలో ఉన్నారని పలు కమిటీలు నివేదికల్లో పేర్కొనపప్పటికి, శనివారం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అందుకు భిన్నంగా కేటాయింపులు చేశారని అన్నారు. ఎస్సీ గురుకుల భవనాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకుల భవనాలకు రూ.250 కోట్లు, బీసీ గురుకుల సొంత భవనాల నిర్మాణాలకు రూ.1546 కోట్ల రూపాయలు కేటయించగా మైనారిటీ గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలేదని అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఉండగా.. మైనారిటీలకు మాత్రం ఒక్క డిగ్రీ కళాశాల కానీ ఒక్క స్టడీ సర్కిల్ కానీ లేదని, ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మైనారిటీ మంత్రిని నియమించని కారణంగా బడ్జెట్ రూపకల్పనలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మైనార్టీలకు అభివృధి జరుగుతుందని ఆశించి కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకున్నారని అందుకు భిన్నంగా బడ్జెట్లో మైనార్టీలకు అన్యాయం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మైనార్టీలకు బడ్జెట్లో జరిగిన అన్యాయం పట్ల పునరాలోచన చేయాలని కోరారు.

## ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం

**- కేటాయింపులతోనే సరిపెడితే సరిపోదు**
**- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్**
ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అర్హనీయమని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ విద్య, వైద్యం, గృహవసతి విద్యుత్ వంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారని అన్నారు. ప్రజా పాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టి పి ఎస్ సి కి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, కేవలం రూ.19 వేల కోట్లతోనే రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ కార్యక్రమాలు, సబ్సిడీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. బడ్జెట్ లోని అంశాలు, ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోని హామీలను అమలు చేసేందుకు కేంద్రం నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు, వాటాలు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

## మండల పంచాయితీ అధికారికి వినతి పత్రం అందజేత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్:**
మండలంలోని పందిళ్ళ గ్రామ పంచాయతీకి 2019 నుండి ఐదేళ్ల కాలంలో వచ్చిన నిధులతో పాటు ఖర్చుల వివరాలు ఇవ్వాలని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన కౌంజు కుమార స్వామి మండల పంచాయితీ అధికారి గోవర్ధన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈమేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు అందించినట్లు కుమార స్వామి తెలిపాడు. వచ్చిన నిధులు, పన్నుల ద్వారా జమ అయిన మొత్తం, ఖర్చు వివరాలతో కూడిన పూర్తి సమాచారం ఇవ్వాలని కోరాడు.

## పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటా మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్/**
రూరల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నల్లబెల్లి మండలంలోని తన నివాసం నందు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా... గ్రామ,మండల నాయకత్వం, కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలి.ఓటమిని మర్చిపోయి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి గౌరవించాలి.కార్యకర్తల అభిప్రాయాన్ని గౌరవించి వారి సూచనల మేరకు భవిష్యత్తులో పార్టీ నిర్మాణం జరుగుతుంది.పని చేయని గ్రామ కమిటీలను, మండల పార్టీలో ఉన్న వారిని మార్పులు చేర్పులు చేసుకోవాలి.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యమత్యంతో పనిచేసి గ్రామాలలో మెజారిటీగా ఓట్లు సాధించాలి.గ్రామాలలో ఆగిపోయిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ముందుకు సాగేలా ప్రజలను చైతన్యం చేయాలి.పార్టీలోనే ఉంటూ, పార్టీకి నష్టం చేసే విధంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించకూడదు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు కేసీఆర్ కేటీఆర్ సారథ్యంలో లో పార్టీ క్రియాశీలకంగా పనిచేస్తుంది.కావున పార్టీ కార్యకర్తలు ఎవరు ఆధైర్య పడకుండా పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలి.ఈ సమావేశంలో జెడ్పి ఫ్లోర్ లీడర్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు, ముఖ్య కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రీజియన్ పర్సనల్ అధికారులతో డైరెక్టర్ సమీక్ష సమావేశం

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్
ఆర్జీ-1,2,3 పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులతో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా)ఎన్.వి.కే. శ్రీనివాస్ సమీక్షా సమావేశం శనివారం సాయంత్రం ఆర్జీ-1 జియం కార్యలయంకు వచ్చిన డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే. శ్రీనివాస్ ఆర్జీ-1,2,3 పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, డిపెండెంట్ ఉద్యోగాల గురించి,పెండింగ్ నామినేషన్స్, సర్వీస్ సంబందిత విషయాలు, టర్మినల్ బెనిఫిట్, క్వార్టర్ల కేటాయింపు, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ తదితర సమస్యల పరిష్కారాలు గురించి ప్రతి నెల నిర్వహించు నెలవారి సమీక్షా సమావేశలా గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా డైరెక్టర్ (ఆపరేషన్స్%ఽ%పా)ఎన్.వి.కే. శ్రీనివాస్ మాట్లడుతూ వివిధ గనులు/డిపార్ట్ మెంట్లలో నూతన నామినేషన్స్ షెడ్యూలు ప్రకారం ఎంతమంది పెట్టుకున్నారు.ఆలాగే పనిచేసి చనిపోయిన లేదా మెడికల్ అన్ ఫిట్ అయిన మెడికల్ ఇన్ వాలిడేషన్ అయిన ఉద్యోగులు అర్హత గల తమ డిపెండెంట్ ఉద్యోగ నిమిత్తం కారుణ్య నియామాక/డిపెండెంట్ ఉద్యోగ ధరఖాస్తులు సంక్షేమం,టర్మినల్ బెనిఫిట్స్, క్వార్టర్ల కేటాయింపు, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ విషయాల పై చర్చించటం జరిగింది. పై విషములపై త్వరితగిన పూర్తి చేయలని పర్సనల్ అధికారులకు అదేశాలు జారీ చేసారు.ఈ కార్యక్రమం లో ఆర్జీ-1 ఏరియ జియం చింతల శ్రీనివాస్ ఆర్జీ-1,2,3 అధికారులు ఎజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, రాజేంద్ర ప్రసాద్,హరీష్,రాజేశం పాల్గోన్నారు.



# కొండంత చెప్పి గోరంత!.. బడ్జెట్‌పై హరీశ్ రావు విమర్శల వర్షం

**అంకెలు మార్చి ఆంక్షలు పెట్టేలా బడ్జెట్**
**రైతుబంధు, రుణమాఫీ, బోనస్ బోగస్సే..**
**హామీల అమలుపై చేతులెత్తేశారు: హరీశ్**
**మహాలక్ష్మికే 50వేల కోట్లు కావాలి: కేటీఆర్**
**పేర్ల మార్పు తప్ప కేటాయింపుల్లేవ్: కవిత**



హైదరాబాద్, ఫిబ్రవరి 10 కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ పరిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు తగ్గట్లుగా నిధుల కేటాయింపులు లేవని విమర్శించారు. శనివారం పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మధుతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు కొండంత ఆశలు కల్పించి, గోరంత కూడా అమలు చేయని బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అంకెలు మార్చి, ఆంక్షలు పెట్టి అన్నదాత నోరు కొట్టేలా ఉంది. రైతుబంధుకు రాంరాం.. రుణమాఫీకి మొండిచెయ్యి, పంటలకు బోనస్ అంతా బోగస్సే అన్నట్టుగా కేటాయింపులున్నాయి. రూ.19,746 కోట్ల వ్యవసాయ బడ్జెట్‌లో జీతాలకే రూ.3 వేల కోట్లు పోతాయి. మిగిలిన దానిలో పంట బీమా, రుణమాఫీ, రైతుబంధు ఎలా అమలు చేస్తారు. ఒక్క రైతు భరోసాకే రూ.22 వేల కోట్లు కావాలి. కౌలు రైతులకు రైతు భరోసా ప్రస్తావనే లేదు. పంటలకు కనీస మద్దతు ధర ఊసే లేదు.. వీటన్నింటిని అమలు చేయాలంటే రూ.82 వేల కోట్లు కావాలి. 24 గంటల కరెంట్ ఇవ్వడం అబద్ధం. సీఎం వచ్చినా, మంత్రులు వచ్చినా నిరూపించేందుకు సిద్ధం. కేసీఆర్ రైతును రాజు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తే.. 2 నెలల్లో కాంగ్రెస్ సర్కారు రైతన్నను ఆగం చేసింది. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టం చేస్తామని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రభుత్వం చేతులు ఎత్తేసింది' అని వ్యాఖ్యానించారు.

మాకంటే ఎక్కువ అప్పులు తెస్తున్నారు..

జనవరి, ఫిబ్రవరి పింఛన్లు ఇంకా ఇవ్వలేదని హరీశ్ అన్నారు. రూ.4000 పింఛన్ అని చెప్పి.. రూ.2000 పింఛన్ కూడా ఇవ్వట్లేదని విమర్శించారు. 'ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీ అమలు కావాలంటే రూ.23 వేల కోట్లు కావాలి. కానీ బడ్జెట్‌లో పెట్టింది 7 వేల కోట్లే. నిరుద్యోగ భృతి గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. ఉద్యోగులకు పీఆర్సీ, మూడు డీఏల విషయంలో నిధులు పెంచుతూ బడ్జెట్‌లో పెట్టలేదు. మహాలక్ష్మి పథకం అమలు కావాలంటే రూ.45 వేల కోట్లు కావాలి. గృహజ్యోతి విషయంలో అంతే, ఉచిత కరెంట్ చెప్పి కోతలు పెడుతున్నారు. ఆటో కార్మికుల రుణాలు మాఫీ చేయాలి, వారికి నెలవారి భృతి ఇవ్వాలి, చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం నుంచి స్పందన లేదు. మాకంటే రూ.19 వేల కోట్లు అదనంగా అప్పు తెస్తున్నారు. మేమే అప్పులు చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు' అని దుయ్యబట్టారు. 'ఆర్థిక మాంద్యం అన్నారు. 59 వేల కోట్లు అదనంగా రాబడి వస్తున్నదని చెప్పారు.. ఇవెలా వస్తాయి. ప్రజలపై పన్నుల వేస్తారా స్పష్టం చేయాలి. కాంగ్రెస్ ప్రభు త్వం రైతులు, నిరుద్యోగులు, మహిళలను మోసం చేస్తోంది. భేషరతుగా వారు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ ఎంటో అర్థమైందని.. ఆరు గ్యారెంటీల అమలు అటకెక్కిందని విమర్శించారు. సభను తప్పుదోవ పట్టించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రివిలేజ్ నోటీసు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు.

కాంగ్రెసది అయోమయ పాలన..: కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అయోమయ పాలన సాగిస్తోందని.. వారు ప్రతిపాదించిన రూ.57 వేల కోట్ల బడ్జెట్ ఆరు గ్యారెంటీల్లో 13 కార్యక్రమాల అమలుకే సరిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాలక్ష్మి కింద దరఖాస్తు చేసుకున్న సోదరీమణులకే రూ.50 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని, రైతుబంధు, ఆసరా, రుణమాఫీ వంటి పథకాల అమలకు ఎక్కడి నుంచి నిధులు తెస్తారో బడ్జెట్లో ప్రస్తావించనే లేదని చెప్పారు. శనివారం తెలంగాణభవన్‌లో జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ఆయన భేటీ అయ్యారు. ఇందులో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, మహమూద్ అలీ, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కూడా దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. అభివృద్ధి దెబ్బ తింటే, రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదముందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటోందని, జీహెచ్ఎంసీ పాలకవర్గం తమ బాధ్యతలను నిర్వహించడంలో ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రజాపాలన అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ సర్కారు.. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశం జరగకుండా, స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు చేపట్టకుండా అడ్డుపడుతోందని విమర్శించారు. కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణుల కృషి వల్లే హైదరాబాద్‌లో పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు.

పేర్ల మార్పు తప్ప మరేమీలేదు: కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం పాత పథకాలకు పేర్లను మార్చుకోవడం తప్ప కొత్తగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పేర్లు పెడతామనడం తప్ప ప్రగతి గేర్లను మార్చడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట ఆడబిడ్డల పెళ్లీలకు గత ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించగా.. దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. కానీ బడ్జెట్‌లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారు. దాన్ని పస్తావించనే లేదు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయింది' అని దుయ్యబట్టారు. మధ్యంతర బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని సత్యవతి అన్నారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి చేస్తామన్నవి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిందే కానీ.. బడ్జెట్‌లో విస్మరించిందని మండిపడ్డారు.

# ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట..

**ఇందిరమ్మ ఇళ్ల నుంచి ఉచిత విద్యుత్ వరకు నిధుల వివరాలివే!**
**ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట రూ.53 వేల కోట్ల కేటాయింపు**
**సెగ్మెంట్‌కు 3,500 ఇందిరమ్మ ఇళ్లు.. రూ.7,740 కోట్లు**
**ఉచిత విద్యుత్తుకు 2418 కోట్లుబీ ఆర్టీసీకి నెలకు 300 కోట్లు**
**పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా పథకం అమలు**
**కొత్తగా రెండు పథకాలు.. మండలానికో పబ్లిక్ స్కూల్**
**మూసీ ప్రక్షాళనకు వెయ్యి కోట్లు.. 3 జోన్లుగా ప్రణాళికలు**
**గురుకుల స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.1250 కోట్లు**
**నాలుగు నెలల ఓటాన్ అకౌంట్ వ్యయం 78,911 కోట్లు**
**ఇందులో మూలధన వ్యయం రూ.29,669 కోట్లు**
**ప్రస్తుత బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లతో పోలిస్తే**
**తాజా బడ్జెట్‌లో రూ.14,505 కోట్ల తగ్గింపు**
**కేంద్ర గ్రాంట్లు రూ.41 వేల కోట్ల నుంచి 21 వేల కోట్లకు**
**అప్పుల రూపంలో రూ.59 వేల కోట్లు తీసుకునే అంచనా**

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):**
రుణ మాఫీ మినహా హామీ ఇచ్చిన గ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపు! ఇందిరమ్మ ఇంటి పథకాన్ని నియోజక వర్గానికి 3500 మందికి ఇస్తామని వెల్లడి! పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా అమలుకు నిర్ణయం! మండలానికి ఒక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు సంకల్పం! గురుకుల పాఠశాలలకు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు! గతానికి భిన్నంగా నిధులు ఖర్చు చేసుకోవడానికి సర్పంచులకు స్వేచ్ఛ! మూడు జోన్లుగా రాష్ట్ర విభజన! రైతు భరోసాలో సంస్కరణలు! వెరసి, కేవలం నాలుగు నెలలకే ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ అయినా సంక్షేమ బాటలో పయనించిన కాంగ్రెస్ సర్కార్ తొలి బడ్జెట్! ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో కనిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కు! గత ప్రభుత్వ తప్పులను, లోపాలను ఎత్తిచూపుతూ బడ్జెట్ పరిమాణంలోనూ గణనీయమైన మార్పు! వెరసి, ఓటాన్ అకౌంట్ రూపంలో కాంగ్రెస్ సర్కార్ తన తొలి బడ్జెట్‌ను శనివారం ప్రవేశపెట్టింది. శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాంతో, కేటాయింపుల్లో అస్పష్టత కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే పరిమితమైంది.

గ్యారెంటీల అమలు దిశగా..

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో సర్కారు పెద్దపీట వేసింది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి పథకాల అమలుకు రూ.53,196 కోట్లను కేటాయించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, పథకాల విధివిధానాలు రూపొందించిన తర్వాత పూర్తిస్థాయి నిధులను కేటాయిస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ఒక్కో నియోజకవర్గంలో 3,500 మందికి మంజూరు చేస్తామని ప్రకటించడమే కాకుండా ఇందుకు రూ.7,740 కోట్లను కేటాయించింది. అర్హులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి పథకానికి రూ.2,418 కోట్లు ప్రతిపాదించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.300 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. బెంగాల్ తరహాలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా కింద ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇస్తూనే.. ఆ మేరకు నిధులనూ కేటాయించింది! కాకపోతే.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో ఆయా పథకాలకు నిర్దిష్టంగా కేటాయింపులు కాకుండా ఆయా శాఖల పేరిటే కేటాయింపులు జరిపింది! ఓటాన్ అకౌంట్ అయినా రెండు కొత్త పథకాలకూ శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. గురుకుల సొసైటీ ద్వారా రెండు ఎంబీఏ కాలేజీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అంతేనా, గురుకుల పాఠశాలల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.1,250 కోట్ల నిధులను కేటాయించింది. లండన్‌లోని థేమ్స్ తరహాలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలని కంకణం కట్టుకున్న సర్కారు.. ఇందుకు బడ్జెట్లో వెయ్యి కోట్లను కేటాయించింది. పరీవాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలు పెట్టామని, మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టు కింద పాదచారుల జోన్లు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు, పీపుల్స్ ప్లాజాలు, హెరిటేజ్ జోన్లు, హాకర్ జోన్లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించింది! ఓఆర్ఆర్ లోపల పట్టణ ప్రాంతంబీ ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య పెరీ అర్బన్‌బీ



ఆర్ఆర్ఆర్ అవతల గ్రామీణ జోన్‌గా అభివృద్ధి ప్రణాళికలకు సంకల్పం చెప్పుకొంది! గత బడ్జెట్‌తో పోలిస్తే.. బీసీ సంక్షేమానికి నిధులు పెంచింది!

ఓటాన్ అకౌంట్‌లోనే సంస్కరణల పథం

సాధారణంగా గత బడ్జెట్‌తో పోలిస్తే పరిమాణాన్ని పెంచడానికే ప్రభుత్వాలు పెద్దపీట వేస్తాయి. కానీ, రేవంత్ సర్కారు ఓటాన్ అకౌంట్లోనే సాహసోపేత చర్యకు దిగింది. బడ్జెట్ పరిమాణాన్ని గణనీయంగా కుదించింది. "గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉంది. ప్రజలను మేం అలాంటి భ్రమల్లోకి నెట్టదల్చుకోలేదు. వాస్తవాలకు దగ్గరగా, రాబడులను పక్కాగా అంచనా వేసి బడ్జెట్‌ను రూపొందించాం" అని బడ్జెట్ ప్రారంభంలోనే ప్రకటించింది. అన్నట్లుగానే 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లను ప్రతిపాదించింది. అలాగే, ఓటాన్ అకౌంట్ కనక తొలి నాలుగు నెలల కాలానికి రూ.78,911.23.79 కోట్లను ప్రతిపాదించింది. నిజానికి, గత (2023-24) ఆర్థిక సంవత్సరానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,90,396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రూ.2,24,624.87 కోట్లకు సవరించింది. అంటే, ఏకంగా రూ.65,772 కోట్లను తగ్గించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే.. ఓటాన్ అకౌంట్ పరిమాణాన్ని రూ.14,505 కోట్లు తగ్గించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ పరిమాణాన్ని తగ్గించడం ఇది రెండోసారి. 2019లో కూడా ఓటాన్ అకౌంట్‌ను ముందుగా ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పట్లో ఓటాన్ అకౌంట్‌కు రూ.1,82,016 కోట్లు ప్రతిపాదించి.. పూర్తిస్థాయి బడ్జెట్లో ఏకంగా రూ.35 వేల కోట్లు కోత కోశారు. 2019-20 బడ్జెట్‌ను రూ.1,46,492 కోట్లకే ప్రతిపాదించారు. సాధారణంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను ఎక్కువగా అంచనా వేస్తూ ఉంటారు. బడ్జెట్ లెక్కలు తప్పడానికి ఇది కూడా ఒక కారణం. కానీ, ఈసారి రేవంత్ సర్కారు కేంద్ర గ్రాంట్లనూ వాస్తవ ఆదాయాల ఆధారంగానే పెట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు కింద రూ.41,259 కోట్లు వస్తాయని అంచనా వేసింది. కానీ.. డిసెంబరునాటికి రూ.4,978 కోట్లు (12.07న) మాత్రమే వచ్చాయి. 2022-23లో రూ.41,001 కోట్లను అంచనా వేయగా.. కేవలం రూ.13,179 కోట్లు (32.14న) మాత్రమే సమకూరాయి. ఇలా గ్రాంట్లను అధికంగా చూపి, అప్పట్లో భారీ బడ్జెట్లను రూపొందించిందన్న విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలోనే, రేవంత్ సర్కారు జాగ్రత్తలు తీసుకుంది. కేంద్ర గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల కింద రూ.21,075 కోట్లు వస్తాయని అంచనా వేసింది. అలాగే, కొత్త ఆర్థిక సంవత్సరంలో రూ.59,625 కోట్ల అప్పును తీసుకుంటామని బడ్జెట్లోనే ప్రకటించింది.



## ఏడుపాయల దేవస్థానం అభివృద్ధికి చొరవ చూపండి : మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రతినిధి, : తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గాభవానీ ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా అభివృద్ధికి చొరవ తీసుకోవాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ%ా% మెదక్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడమే తన ప్రధాన కర్తవ్యమన్నారు. ఏడుపాయల దుర్గామాతను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని.. వారికి తాత్కాలిక మౌలిక సదుపాయాలకు బదులు శాశ్వత సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించానని ఆయన పేర్కొన్నారు. తన విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించరాని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా మెదక్ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులకు టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్.. శ్రీశైలానికి ఏసీ బస్సులు

హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి వెళ్లే భక్తులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ తెలిపింది. ఇప్పటివరకు నగరం నుంచి శ్రీశైలంకు నాన్ ఏసీ బస్సులను మాత్రమే నడుపుతున్న టీఎస్ఆర్టీసీ.. ఇక నుంచి ఏపీ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు 85 కొత్త బస్సులను టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇందులో 10 ప్రత్యేక ఏసీ బస్సులు కూడా ఉండనున్నాయి. ఇప్పటివరకు నగరం నుంచి శ్రీశైలంకు రోజూ 30 సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఏసీ బస్సులు తీసుకురావడంతో శ్రీశైలం వెళ్లేవారు చల్లటి ప్రయాణం చేయవచ్చు.

## సింగరేణి పీఆర్ఓ శ్రీకాంత్ శ్రీరాములుకు జర్నలిజంలో డాక్టరేట్

**అభినందనలు తెలిపిన సీ పీఆర్ఓ ఎం.సురేష్**



**హైదరాబాద్ ఫిబ్రవరి 10**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్ కు నిజామాబాద్ లోని తెలంగాణ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్- ఏ కేసు స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు. ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఉస్మానియాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ వైవా వాయిస్ ని నిర్వహించి డాక్టరేట్ ప్రధానం చేశారు.
కరీంనగర్ జిల్లా కాపువాడకు చెందిన రిటైర్డు బీఎస్ఎన్ఎల్ అధికారి శ్రీరాముల మల్లేషం- దేవికల కుమారుడైన శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివారు. ఎమ్మెస్సీ(ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్ డబ్ల్యు పూర్తి చేశారు. యూజీసీ నెట్ లెక్చరర్షిప్ నకు క్వాలిఫై అయ్యారు. ఆయన సబ్ ఎడిటర్ గా ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు, అలాగే కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ లో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. గత ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్ లో వెల్ఫేర్ ఆఫీసర్ గా, పర్సనల్ అధికారిగా, ప్రస్తుతం హైదరాబాద్ లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాంత్ కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించడంపై జీఎం (కో ఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం.సురేష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ప్రజా సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు తన పరిశోధన అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ముగ్గురి పట్టివేత

**హుజురాబాద్, ఫిబ్రవరి 10**
అక్రమంగా 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సహన సుల్తానా ఆమె భర్త రహీం సహకారంతో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కామారెడ్డికి చెందిన బియ్యం దళారీ వ్యాపారి కి విక్రయించేందుకు కరీంనగర్ కు చెందిన రేవెల్లి అనిల్ కుమార్ తో ఒప్పందం కుదుర్చుకొని మహేంద్ర ట్రాలీ వాహనం ద్వారా డ్రైవర్ రేవెల్లి జంపయ్యకు అప్పగించగా అప్పటికే మాటు వేసి రాజపల్లి వద్ద ఉన్న ఎస్ఐ సాంబయ్య గౌడ్, ఐడి పార్టీ పోలీసులు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా దానిలో పైన ఖాళీగా గన్ని సంచులు లోపల రేషన్ బియ్యం సంచులు పెట్టి తరలిస్తున్నట్లుగా గుర్తించారన్నారు. డ్రైవర్ ను, వాహనం వెంట ఉన్న డీలర్ భర్త రహీముద్దీన్ ను అదుపులోకి తీసుకొని విచారించగా కరీంనగర్ కు చెందిన రేషన్ బియ్యం బ్రోకర్ రేవల్లి అనిల్ డీలర్ వద్ద 16 రూపాయలకు కొనుగోలు చేసి వాహనం ద్వారా సిరిసిల్ల మీదుగా కామారెడ్డికి తరలించి కిలో రూ. 21 కి విక్రయిస్తాడని తెలిపారు. ఇలా గత కొన్ని రోజులుగా రేషన్ బియ్యం దందా నడిపిస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపారని అన్నారు. అయితే అనిల్ కుమార్ కారులో ముందస్తు పోలీసుల తనిఖీలను పరిశీలిస్తూ వెనుక బియ్యం డ్రైవర్ కు సమాచారం ఇస్తూ గుట్టు చప్పుడు కాకుండా బియ్యాన్ని వాహనాల ద్వారా తరలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పిడిఎస్ బియ్యం విక్రయించిన చెల్పూర్ కు చెందిన రేషన్ డీలర్ షహనా సుల్తానా, అందుకు సహకరించిన రహీం, ట్రాలి డ్రైవర్ అనిల్ కుమార్ లను అరెస్టు చేయగా మరో ముగ్గురు రేషన్ బియ్యం బ్రోకర్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన వారి వద్ద నుండి సెల్ ఫోన్, పదివేల నగదు, మహేంద్ర ట్రాలీ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. రేషన్ బియ్యాన్ని పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సాంబయ్య, ఐడి పార్టీ పోలీసులు అవినాష్, కుమార్ మొండయ్య లను అభినందిస్తూ సీపీకి రెకమండ్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టౌన్ ఇంచార్జీ సిఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ సాంబయ్య, పాల్గొన్నారు.

## భట్టికి దక్కిన అరుదైన ఘనత...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 10 /అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశాన్ని మధిర శాసనసభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సొంతం చేసుకున్నారు. తాజాగా కొలువుతీరిన రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఖమ్మం జిల్లా మూడు కీలక మంత్రి పదవులను పొందిన అరుదైన రికార్డు దక్కించుకోగా ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మరో అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. గతంలో కమ్యూనిస్టు తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు ఖమ్మం జిల్లా నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో అధికార పదవుల్లో ప్రాతినిధ్య వహించే గౌరవప్రదమైన అవకాశాలు ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులకు దక్కాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రవేశపెట్టే అరుదైన అవకాశాన్ని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కు సద్వినియోగం చేసుకోవడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రత్యక్ష ప్రసారాన్ని శనివారం టీవీలో వీక్షించిన భట్టి విక్రమార్క అభిమానులతో పాటుగా పలువురు ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తంబూరి దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్:/ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్దాశ్రమాలు అనాథాశ్రమాలు, మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచితనం కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు దయాకర్ రెడ్డి సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా పొంగులేటి పక్షాన దయాకర్ రెడ్డి నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు మొండి చేయి..ఆకుల స్వామి వివేక్ పటేల్



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్

తెలంగాణ ఆవిర్భావం తర్వాత మ్మొదటిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రభుత్వం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25ను ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మూడు నెలల కాలానికి కేటాయింపులు ఉన్నా.. పూర్తి నెలలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ. 2.75 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ బిసి సంఘం జాతీయ నాయకులమున్నూరు కాపు యూత్ రాష్ట్ర అధ్యక్షులుకన్వీనర్ జేఏస్టీయూహెచ్ జాక్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విమర్శించారు.బీసీ సంక్షేమం మరిచిన ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను బీసీల సంక్షేమం కోసం కేటాయిస్తామని బీసీలకు మొండి చేయి చూపించిందన్నారు

లిమహాత్మ జ్యోతిరావు పూలే పేరు మీద బీసీలకు సబ్ ప్లాన్ తీసుకొచ్చి చట్టబద్ధత తీసుకొస్తాలి అని చెప్పినటువంటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్నటువంటి బీసీలకు కనీసం మూడు శాతం కూడా బడ్జెట్ కేటాయించలేదని బీసీలకు పెద్ద ఎత్తున అన్యాయం జరిగిందన్నారు

## మహాలక్ష్మి స్కీం డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని సందర్శించిన ఆర్డిఓ



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 10(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో శనివారం ఆర్డిఓ మధుమోహన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల మహాలక్ష్మి పథకం డాటా ఎంట్రీ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కార్యదర్శి మహేందర్రెడ్డి బిఎల్ఓ లను ఆశ వర్కర్లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ అంగన్వాడి ఆశ వర్కర్ బిఎల్వోలు పాల్గొన్నారు.

## శాంతినగర్ నూతన ఎస్సై సంతోష్ కు శుభాకాంక్షలు తెలిపిన బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అశ్వ మరెప్ప



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి10/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా శాంతినగర్ కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఐజ అశ్వ మారెప్ప,ఉపాధ్యక్షులు కడమంచి చిన్న ఆంజనేయులు,కొండపల్లి కృష్ణ, కడమంచి పెద్ద ఆంజనేయులు, ఎడవల్లి రాముడు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ యువమోర్చ నూతన అధ్యక్షుడు మహేందర్‌ను సన్మానించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర యువ మోర్చా నూతన అధ్యక్షునిగా మహేందర్ విజయవంతంగా పార్టీ బలోపేతం చేస్తారని బీజేపీ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకలశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత నుంచి బీజేపీకి విశేష స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీజేపీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హలో వడ్డెర ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : వేముల వెంకటేష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని జాతీయ అధ్యక్షులు జాతీయ వడ్డెర సంఘం కమిటి అధ్యక్షులు వేముల వెంకటేష్ అన్నారు. శనివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. హలో వడ్డెర ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. వడ్డెర్లను హక్కుల సాధనకై పోరాడుదామన్నారు. వడ్డెర్ల ఆత్మగౌరవ సభకు వడ్డెర్లు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గంధంగూడ వాసులకు ఉచిత వైద్యం అందిస్తాం : ఆదిత్య మల్టీ స్పెషల్ క్లినిక్ నిర్వాహకులు రాజారామ్, రవీందర్ పర్ష లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ వాసులకు అండగా ఉంటామని ఆదిత్య మల్టీ స్పెషల్ క్లినిక్ నిర్వాహకులు రాజారామ్, రవీందర్ పర్ష లు అన్నారు. శనివారం కేకే నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తమ వంతుగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఆదిత్య మల్టీ స్పెషల్ మల్టీ క్లీనిక్ నిర్వాహకులు ఇలాగే వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ బిజెపి మహిళా అధ్యక్షురాలు శివనీల, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు నవీన్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, బీజేఎంసీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిఎస్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ మేధా సుధాకర్, సీనియర్ నాయకులు భోగాల బాలకృష్ణ, భోగాల శోభ, అంగన్వాడి టీచర్, శివ సాయి కాలనీ ప్రెసిడెంట్, వినయ్ కుమార్, సెక్రటరీ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన కమిషనర్ బీ.శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ : ప్రజా పాలన ఆరు గ్యారంటీల ఆన్లైన్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్ చంద్ర అన్నారు. శనివారం ఆయన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీలలో మహా లక్ష్మి పథకంనకు సంబంధించి ఆన్ లైన్ ప్రక్రియను 3,11,14 వ డివిజన్లలో పరిశీలించిన కమీషనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో ఆస్థి పన్నులు వసూలు స్పెషల్ డ్రైవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో ఆస్థి పన్నులు వసూలు స్పెషల్ డ్రైవ్ ను శనివారం నిర్వహించారు. అందులో భాగంగా 21వ డివిజన్ యూనిక్ గార్డెన్ వారు 2023-24 సంవత్సరానికి సంబందించిన ఆస్తిపన్ను రూ.3,92,394 ల చెక్కు ను కమీషనర్ బి.శరత్ చంద్రకు అందజేశారు. నగర పాలక సంస్థ పరిధిలో ఆస్థి పన్నులు చెల్లించని వారు త్వరగా చెల్లించి అభివృద్ధి చేయుటకు సహకరించాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వి.వేణుగోపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జె వై భాస్కర్, బిల్ కలెక్టర్ వై. పూర్ణ పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 10/ అక్షరం న్యూస్ : వట్టినాగులపల్లి గ్రామంలో శనివారం వార్డ్ ఆఫీస్ వద్ద ప్రజా పాలన కింద గృహజోతి పథకం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కౌంటర్ ను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరూ ఈ పథకంను ఉపయోగించుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రజల కోసం ఆలోచన చేసి ప్రభుతం మన కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కె.శేఖర్, బి.రాము, అభిలాష్, అరుణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /ఫిబ్రవరి.10/ అక్షరం న్యూస్:

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం 9వ వార్డు రామవరంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మేటి రవికాంత్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి అభిమానులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని , అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా పనిచేసే పార్టీ గెలుపు కోసం కృషి చేశామని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి రాజు, రమేష్, ఐలయ్య, సందీప్, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులుగా నూనె శేఖర్ ముదిరాజ్ నియామకం



చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గా నూనె శేఖర్ నియమకం అయినారు. తెలాంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అదేశాల మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గంగాదర కనుకయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకటేష్ ముదిరాజ్ లు నియామక పత్రాన్ని శేఖర్ కి అందచేశారు. ఈ సందర్బంగా నూనె శేఖర్ మాట్లాడుతూ తన నియామకం నకి సహకరించిన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాధర కనుకయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకటేష్ లకు శేఖర్ కృతజ్ఞతలు తెలియచేసారు.

# ఎంపి ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి...

- మూడోసారి ప్రధాని నరేంద్ర మోడే
- నర్సాపూర్ ప్రెస్మీట్ లో భవిష్యం





మెదక్ బ్యూరో / ఫిబ్రవరి10(అక్షరం న్యూస్):

జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకే అత్యధిక స్థానాలు వస్తాయని, మూడోసారి దేశ ప్రధాని నరేంద్ర మోడే నని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మురళి యాదవ్, రాజేందర్, పాపగారి రమేష్ గౌడ్ భవిష్యం పలికారు.

శనివారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడారు... మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి బిజెపి పార్టీని గెలిపించాలని మూడోసారి కూడా శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా గెలిపించాలని కోరారు......ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ గారు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కౌన్సిలర్ గోద రాజేంద్ర, కౌన్సిలర్ బూచేష్ యాదవ్, కౌన్సిలర్ సంఘసాని సురేష్, కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాప గారి రమేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు , మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల్ అధ్యక్షులు నాగేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ రామ్ రెడ్డి , నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు నర్సాపూర్ లో మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి బిజెపి పార్టీని గెలిపించాలని మూడోసారి కూడా శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా గెలిపించాలని ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.....ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కౌన్సిలర్ గోద రాజేంద్ర, కౌన్సిలర్ బూచేష్ యాదవ్,కౌన్సిలర్ సంఘసాని సురేష్, కౌన్సిలర్ ఎరుకల యాదగిరి , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాప రమేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల్ అధ్యక్షులు నాగేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ రామ్ రెడ్డి , నగేష్ గౌడ్ తదితరులు ఉన్నారు..

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

- కేకే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గిరిజన నాయకుడు
- అజ్మీరా భాస్కర్ నాయక్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేకే మహేందర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్ )

సంత్ సేవాలాల్ సోషల్ సర్వీసెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గంభీరావుపేట మండల అధ్యక్షుడు, లంబాడి ఐక్యవేదిక గంభీరావుపేట మండల అధ్యక్షుడిగా వివిధ హెూదాల్లో ఉంటూ తనదైన శైలిలో సమాజ సేవ చేస్తున్న యువ నాయకుడు, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తాన్ని అందించేందుకు అన్నివేళలా సిద్ధంగా ఉండే గిరిజన యువ నాయకుడు అజ్మీర భాస్కర్ నాయక్ నేడు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అజ్మీర భాస్కర్ నాయక్, దాదాపు 20 మంది అనుచర వర్గానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్రారెడ్డి, అక్బర్ ఖాన్, కొక్కు రాజు ముస్తఫా నగర్ దమ్మన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బలరాం రెడ్డి, జగదాంబ తండా గ్రామ శాఖ అధ్యక్షులు బుఖ్య విట్టల్ నాయక్, మాజి సొసైటీ డైరెక్టర్ అజ్మీరా లల్యా నాయక్, సీనియర్ నాయకులు అజ్మీర శివరాం నాయక్, మాలవత్ పంతులు నాయక్,కార్యకర్తలు,బాదావత్ వర్జన్ నాయక్,బుక్య దర్సింగ్ నాయక్,శ్రీరామ్ నాయక్, మోతిరం నాయక్,అజ్మీర సురేష్ నాయక్, మూడు భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ఉంటే దుర్గా ప్రసాద్ బ్రతికే వాడేమో...?

- అతి వేగం ఏమరుపాటు తీసింది యువకుడి ప్రాణం
- ఉరుకులు.. పరుగుల జీవితంలో హెల్మెట్
- భారం కాదు..భరోసా
- హెల్మెట్ ఉంటే ప్రాణాలు పోయేవి కావేమో అనుకుంటామే తప్ప హెల్మెట్‌ను మాత్రం పెట్టుకోం
- మీ ప్రాణాలను కాపాడుకొండనేగా ట్రాఫిక్ పోలీసులు చెప్పేది....
- హెచ్చరించేది పోలీసులే ...ప్రమాదాల్లో సహాయం చేసేది పోలీసులే



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.10/ అక్షరం న్యూస్ బీ కొత్తగూడెం పట్టణంలో అప్పుడే తెల్లారుతోంది ...రోజు వారీ దినచర్యల్లో భాగంగా కొంతమంది తమ పనులు చక్కదిద్దేందుకు బయటకు వస్తుంటే ..కొంతమంది పొట్ట కూటి కోసం పనులకు బయలు దేరుతున్నారు. అప్పుడే ఒక హృదయ విధారకమైన సంఘట కొత్తగూడెం వ్యాప్తంగా సంచలనమైంది. ఉమెన్స్ కాలేజ్ దెగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లాలోని ఒక పెట్రోల్ బంక్ లో పనిచేసే పెనగడప కు చెందిన చల్లా దుర్గా ప్రసాద్ అనే సుమారు 18సం" ఉన్న యువకుడు కొత్తగూడెంలో పెళ్ళి విందుకు హాజరయ్యాడు తిరిగి వెళుతున్నాడో ఏమో కాని అతని వేగం అతనికి ప్రాణాలుపోయేందుకు కారణనమైందనే విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. మృతుడు ప్రసాద్ తన స్కూటీ పై అతివేగంగా వెళ్తూ చెట్టును ఢీకొట్టడంతో డివైడర్ కు తగిలి మృతి చెందిన ఘంటనలో అతని తల పగిలి మరణించిన సంఘటన కొత్తగూడెం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. కానీ సంఘట ప్రదేశానికి చేరుకున్న జనం మాత్రం అయ్యో హెల్మెట్ పెట్టుకుని ఉంటే బ్రతికే వాడేమో ,హెల్మెట్ ఉంటే ఏమీ జరుగకుండా ఉండేదని గుసగుసలు వినిపించాయి. గాని ఇన్ని సంఘటలు జరిగినా వాహనదారుల్లో మాత్రం మార్పు రాకపోవడం కొసమెరుపు.

## చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి....

హెల్మెట్ భారం కాదు.. భరోసా నిత్యం ఉరుకులు.. పరుగుల... జీవితంలో ద్విచక్ర వాహనదారులు వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో రోడ్డు ప్రమాదాల వల్ల భారీ మూల్యం చెల్లించక తప్పడంలేదు. హెల్మెట్ , ట్రాఫిక్ నియమాలు పాటించాలనే చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. హెల్మెట్ వినియోగం తప్పనిసరి అంటూ పోలీసుల, రవాణాశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా ..హెల్మెట్ లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తున్నా అవన్నీ మనకు పట్టవులే అన్నా చందంగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా వాహనాలను నడుపుతున్న వారెందరో ఉన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని వాహనాల తయారీదారులు, రవాణావాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారు.

శరీరంలో అన్ని అవయవాల కంటే తలకు విశిష్టమైన స్థానం ఉన్న సంగతి తెలిసిందే. కాబట్టి తలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని కూడా వైద్యులు సూచిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. యువత హెల్మెట్ పెట్టుకోవడాన్ని నామోషీగా ఫీలవుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ నిండు ప్రాణాలను బలిచేసుకుంటున్నారు. ట్రాఫిక్ ప్రమాదాలలో మరణించిన వారిలో సగం కంటే ఎక్కువ మంది 15 మరియు 44 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు మరియు తరచుగా వారి సంపాదనతో వారి కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ఉండడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంభ సభ్యులు ,బాధ్యత గల తల్లిదండ్రులు తమ కుటుంబ పెద్దను కాపాడేందుకు వేగంగా వాహనాలు నడపడం ,హెల్మెట్ ధరించమని చెప్పడం ఆనవాయితీగా చేయాలి.

## ఒకటవ పట్టణ పోలీసులను ఔదార్యం భేష్

కొత్తగూడెం పట్టణ ఉమేన్స్ కాలేజ్ దెగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వహణదారుడు దుర్గా ప్రసాద్ తల పగిలి మెదడు కూడా బయట పడిన సంఘట హృదయాలను పిండేసింది. సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్న ప్రజలు ఫోటోలు, వీడియోలు తీసేందుకు ఉత్సాహం చూపరే కానీ పోలీసులకు సహాయం చేసేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం. సంఘట స్థలానికి చేరుకున్న ఒకటవ పట్టణ ఎస్. ఐ. విజయ ,హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఘని ,భీమా ,రాజు. రోడ్డు పై పడివున్న ప్రసాద్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు తీవ్ర ప్రయాస చేశారు. కానిస్టేబుల్ అబ్దుల్ ఘని మృతుడి శరీర భాగాలను ఏకం చేసి వాహనంలో ఎక్కించే క్రమంలో తనకు సహాయం చేయాలని కోరినా ఎవరు రాకపోవడంతో తోటి ఉద్యోగుల ఒక డ్రైవర్ సహయంతో వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ఒకటవ పట్టణ పోలీసులు చూపిన ఔదార్యానికి ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. రోడ్డు ప్రమాధాలపై హెచ్చరించేది పోలీసులే ...మీరు ప్రమాదాల్లో చిక్కుకున్నా.. మీకు ప్రమాదంలో గాయపడిన రక్షించేది పోలీసులే అనేందుకు ఈ సంఘటన ఒక ఉదాహరణ.





### పెద్దపల్లి ఎంపీ టికెట్ బిజెపి సీనియర్ నేత కాసిపేట లింగయ్యకు కేటాయిస్తే

# ప్రధాన పార్టీలకు గట్టి పోటీ.!

- పెద్దపల్లి ఎంపీ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరిన కాజీపేట లింగయ్య.
- పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత ఐదేళ్లలో చేసింది శూన్యం.
- బిజెపి నేత కాజీపేట లింగయ్య.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 9/అక్షరం న్యూస్:



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా తనకు అవకాశాన్ని ఇవ్వాలని టికెట్ కేటాయించాలని బిజెపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య రాష్ట్ర నాయకత్వాన్ని కేంద్ర బిజెపి అధిష్టానానికి దరఖాస్తు చేసుకొని టికెట్ ఇవ్వాలని కోరారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాజీపేట లింగయ్య మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పెద్దపల్లి ఎంపీగా ఐదేళ్లలో కొనసాగిన వెంకటేష్ నేత అభివృద్ధి ఏమాత్రం చేయలేదని ఐదేళ్లు ప్రజల కనపడకుండా పోయాడని అసలు ఎంపీ ఉన్నట్లా లేనట్లా అనే పరిస్థితి దాపురించిందని ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని ఆరోపించారు.ప్రభుత్వ ఉద్యోగం వదిలేసి ప్రజాసేవ చేశానని విర్రవీగే ఎంపీ పార్టీలు మారడం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఎక్కడుందని ఆరోపించారు. కాసిపేట లింగయ్య 1980లో ఆర్ఎస్ఎస్ కార్యకర్త గా సరస్వతి శిశు మందిర్ ఆచార్య టీచర్గా 1982లో ప్రశిక్ష వర్గ గా కొనసాగారు.1983- 86 వరకు వరంగల్ జిల్లా మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ ఏబీవీపీ సహ జిల్లా ప్రముఖ గా కొనసాగారు.1987 నుంచి 90 వరకు బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా,1994లో మేడారం అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా 18 వేల ఓట్లు సాధించారు.1996 నుంచి 98 వరకు బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న క్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా అధిష్టానం కాజీపేట లింగయ్య కు టికెట్ కేటాయించింది.ఆ ఎన్నికల్లో సుమారు 1,57,979 ఓట్లు సాధించారు.కాంగ్రెస్ పార్టీ నుండి వెంకటస్వామి టిడిపి నుండి చెలిమెల సుగుణ కుమారి పోటీ చేశారు అప్పటి పార్లమెంట్ ఎన్నికల్లో కాకలు తీరిన కాక ను టిడిపి అభ్యర్థి చెలిమెల సుగుణ కుమారి ఓడించి విజయం సాధించారు.

తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేవడం టిఆర్ఎస్ ఏర్పాటు బిజెపి నుంచి టిఆర్ఎస్ లో చేరిన కాసిపేట లింగయ్య నేరెళ్ల టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. బిజెపి సీనియర్ నేతగా మాజీ ఎమ్మెల్యేగా అందరికీ సుపరిచితుడు అన్ని వర్గాలతో సత్సంబంధన కలిగి ఉన్న కాసిపేట లింగయ్య కు బిజెపి అధిష్టానం టికెట్ కేటాయిస్తే ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది ఇప్పుడున్న బిజెపి క్రేజీ తోడై ఆయన గెలిచే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. బిజెపి అధిష్టానం తన కు టికెట్ కేటాయించాలని ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గాలుగా ఉన్న పెద్దపల్లి వరంగల్ నాగూర్ కర్నూల్ ఎక్కడ అవకాశం ఇచ్చిన తాను ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈనెల 25 నుండి పెద్దపల్లి పార్లమెంటునియోజకవర్గం లో ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నట్లు కాసిపేట లింగయ్య తెలిపారు.

అన్ని వర్గాలతో అందరితో ఎన్నో ఏళ్ల రాజకీయ అనుభవం ఉండి సంబంధాలు కలిగి ఉన్న ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలిగించని కాసిపేట లింగయ్యకు బిజెపి అధిష్ఠానం టికెట్ కేటాయించినట్లయితే ప్రధాన పార్టీల ప్రత్యర్థుల గుండెల్లో వలపు పుట్టే అవకాశం ఉంటుంది అనేది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు దినిపై బిజెపి అధిష్ఠానం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మంత్రులు అమిత్ షా మరో 18 మంది కీలక వ్యక్తులకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై

# జిల్లా నేతల అభిప్రాయం

- ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదు
- ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా
- ఎన్నికల వాగ్దానాల అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధి డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల
- గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు తేడా లేదు బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్
- మైనారిటీలను విస్మరించిన బడ్జెట్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు :ఎండీ. యాకూబ్ పాషా






భద్రాద్రిజిల్లా/కొత్తగూడెం/ ఫిబ్రవరి.10/ అక్షరం న్యూస్

ప్రజల ఆశలు, ఆకాంక్షల అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అర్హనీయమని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ విద్య, వైద్యం, గృహ వసతి విద్యుత్ వంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారని అన్నారు. ప్రజా పాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టిపిఎస్సి కి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, కేవలం రూ.19 వేల కోట్లతోనే రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ కార్యక్రమాలు, సబ్సిడీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. బడ్జెట్ లోని అంశాలు, ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోని హామీలను అమలు చేసేందుకు కేంద్రం నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు, వాటాలు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

### తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ జనరంజకం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

2024 - 2025 సంవత్సరానికి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ జనరంజకం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయంకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై కొత్వాల స్పందిస్తూ మొత్తం ప్రవేశపెట్టిన 2,73,891 కోట్లలో ఆరు గ్యారంటీల అమలు కోసం అత్యధికంగా 53,196 కోట్లు కేటాయించడం ఎన్నికల వాగ్దానాల అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తున్నదన్నారు. వ్యవసాయ శాఖకు 19,746 కోట్లు కేటాయించి రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి గల శ్రద్ధను తెలియజేస్తున్నదని కొత్వాల అన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ల సంక్షేమం కోసం, పంచాయతి రాజ్ శాఖకు, పురపాలక శాఖకు అధిక నిధులు కేటాయించడం హర్షించదగిన విషయం అని కొత్వాల అన్నారు.

### రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్

రాష్ట్రంలో ప్రజా పాలన అభాసుపాలైంది. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహాలతో ఉన్నారు . గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు తేడా లేకుండా పోయిందని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా ఒక కారణమని. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారని, రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు జరిపారని, వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు పెట్టారని, వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి. మిగిలిన రూ. 16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు..? కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి.డిసెంబర్ 9న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు.రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరం..కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు.

### మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు : ఎండీ. యాకూబ్ పాషా

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో మైనారిటీలకు కేవలం రూ.2262 కోట్లను కేటాయించి, రాష్ట్రంలోని మైనారిటీలకు నిరాశకు గురి చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల కన్న మైనారిటీలు నేటి సమాజంలో దీనస్థితిలో ఉన్నారని పలు కమిటీలు నివేదికల్లో పేర్కొనప్పటికి, శనివారం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అందుకు భిన్నంగా కేటాయింపులు చేశారని అన్నారు. ఎస్సీ గురుకుల భవనాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకుల భవనాలకు రూ.250 కోట్లు, బీసీ గురుకుల సొంత భవనాల నిర్మాణాలకు రూ.1546 కోట్ల రూపాయలు కేటయించగా, మైనారిటీ గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించాలేదని ,అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఉండగా. మైనారిటీలకు మాత్రం ఒక్క డిగ్రీ కళాశాల కానీ ఒక్క స్టడీ సర్కిల్ కానీ లేదని, ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మైనారిటీ మంత్రిని నియమించని కారణంగా బడ్జెట్ రూపకల్పనలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మైనార్టీలకు అభివృధి జరుగుతుందని ఆశించి కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకున్నారని, అందుకు భిన్నంగా బడ్జెట్లో మైనార్టీలకు అన్యాయం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మైనార్టీలకు బడ్జెట్లో జరిగిన అన్యాయం పట్ల పునరాలోచన చేయాలని కోరారు.

# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(అక్షరం న్యూస్

ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లు దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. సంస్కరణలు, పనితీరు కారణంగా జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ ఎన్నడూ తలవంగ వేయనివ్వలేదన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్మ్‌లో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూలనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది' అని మోదీ తెలిపారు. బీజేపీ పాలనలో అద్భుత ప్రగతి, దేశ ప్రజల ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు ప్రధాని మోదీ.ఐదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో దేశంలో ఉత్పాదకత భారీగా పెరిగిందని చెప్పారు.

కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాను ప్రజలకిచ్చి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారని ప్రధాని మోదీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా దేశంలో అభివృద్ధి ఆగలేదని ప్రధాని మోదీ అన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి :

ఎస్పీ రోహిత్ రాజు...




భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్ :

పోలీసు విభాగంలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం సమావేశం అయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు. ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సిఐ వెంకటేశ్వర్లు,మణుగూరు సీఐ రమాకాంత్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం 2టౌన్ సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష

- ప్రతి తరలంఓనూ పోరాడుతూనే ఉన్నాం
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కల సాకారం
- జనవరి 22 వేల సంవత్సారాల పాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి10అక్షరం న్యూస్ :

అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమంత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు. ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవిం చాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు.కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రామమందిర ఉద్యమం లేకుండా ఈ దేశంలో ఏ ఒక్కరూ చరిత్రను చదవలేరు. 1528 నుంచి ప్రతి తరం ఏదో ఒక రూపంలో ఈ ఉద్యమాన్ని చూసింది. ఐదు శతాబ్దాల పాటు జరిగిన ఈ సుదీర్ఘ పోరాటానికి తెర పడింది. అయోధ్య భూవివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లౌకికవాదాన్ని చాటిచెప్పింది. దేశం కలలుగన్న అయోధ్య ఆలయం మోదీ ప్రభుత్వ హయాంలో సాకారమైంది. అని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ.. నవ భారత ప్రయాణానికి నాంది. శ్రీరాముడి లేని భారతాన్ని ఊహించుకునేవారికి మన దేశం గురించి పూర్తిగా తెలియదు. కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ వారు ఇంకా వలసవాద రోజుల్లోనే ఉన్నారు. చరిత్ర గురించి తెలుసుకోని వారికి ఎలాంటి గుర్తింపు ఉండదని అమిత్ షా అన్నారు. అయోధ్యలో నిర్మించిన ఎయిర్‌పోర్టుకు శ్రీరాముడి పేరు పెట్టాలని చాలా ప్రతిపాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. కానీ, ప్రధాని మాత్రం మహర్షి వాల్మీకి పేరును సూచించారని, సమాజంలో అన్నివర్గాల వారికి సముచిత స్థానం కల్పించేందుకు ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తారని చెప్పారు.

# ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

- పంజాబ్‌లో తమది ఒంటరి పోరాటమని స్పష్టీకరణ
- అన్ని సీట్లకు పోటీ చేస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు.

పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

## ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

- త్వరలోనే నిర్ణయం ఉంటుంది
- కూటమిలో ఎక్కువ మంది ఉండాలనుకుంటున్నాం: అమిత్ షా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. పొత్తులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో త్వరలోనే ఎన్డీఏలోకి కొత్తమిత్రులు వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలకే ఫ్యామిలీ ప్లానింగ్ కానీ రాజకీయాల్లో కూటమిలో ఎంత మంది సభ్యులుంటే అంత బలమని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమిలోని మిత్రులను తామెప్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. ఎన్డీఏ కూటమిలో నుంచి టీడీపీ, అకాలీదళ్, శివసేన పార్టీలు గతంలో బయటకు వచ్చేశాయి. 2014 ఏపీ శాసనసభ ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ వారికి మద్దతు ప్రకటించింది. 2019 లో ఏపీ శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీచేశాయి. ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. ఏపీలో జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తుపై రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల మధ్య పొత్తు పొడుస్తుందా.. 2014లో మాదిరిగానే మూడుపార్టీలు జతకడతాయా.. అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లి వచ్చారు. ఢిల్లీలో అమిత్ షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు. అయితే చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీతో పాటుగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. దీంతో ఏపీ పాలిటిక్స్ కాస్తా ఓవర్ టు ఢిల్లీగా మారిపోయింది. అయితే ఇలాంటి సమయంలోనే పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. ఢిల్లీ నుంచి ఏం కబురు వస్తుంది? తమతో పొత్తుకు కమలనాథులు ఒప్పుకుంటారా? లేక తిరస్కరిస్తారా అన్న డోలాయమానంలో చంద్రబాబు కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ లోగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్టాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు. దక్షిణాదిన మాత్రం నమ్మదగ్గ, విశ్వసనీయమైన మిత్రుల కోసం చూస్తోంది.

## చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్!!



ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్ వచ్చింది. యూఏఈ చెందిన ఎతిహాద్ ఎయిర్‌వేస్.. సీఎస్‌కేతో ఒప్పందం కుదుర్చుకుంది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యానికి సంబధించిన జెర్సీని ఆవిష్కరించారు. ముందుగా చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ జెర్సీని లాంచ్ చేశారు. కెప్టెన్ కూల్ ఈవెంట్‌లో భాగం కాలేదు కానీ.. అతని జెర్సీని మాత్రం ఆవిష్కరించారు. కొంతమంది సీఎస్‌కే ఆటగాళు ఎతిహాద్ లోగో ఉన్న కొత్త జెర్సీని వేసుకున్నారు. ఇందుకు సంబందించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అయ్యాయి. చెన్నై సూపర్ కింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథన్ కొత్త ఒప్పందం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం సాంప్రదాయ స్పాన్సర్‌షిప్ కంటే గొప్పదని పేర్కొన్నారు. 'చెన్నై సూపర్ కింగ్స్‌ను మా స్పోర్ట్స్ పోర్ట్‌ఫోలియోకు స్వాగతిస్తున్నాం. ఈ రోజు అసాధారణమైన ప్రయాణం ప్రారంభమైనట్లు ఉంది. మా సహకారం స్పాన్సర్‌షిప్‌కు మించినది. భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్న అభిమానం నమ్మశక్యం కానిది. ఈ దేశంలో ఆటను ప్రేమించడం, నిజమైన అభిరుచిని కలిగి ఉండటం అంటే ఏమిటో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను చూస్తే తెలుస్తుంది' అని ఎతిహాద్ ఎయిర్‌వేస్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ అరిక్ డి అన్నారు. ఐపీఎల్ 2023లో మోకాలి నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడిన ఎంఎస్ ధోనీ.. టోర్నీ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న మహీ.. గత రెండు నెలలుగా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. ఐపీఎల్ 2024 కోసం ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ను ప్రారంభించాడు. ఐదుసార్లు సీఎస్‌కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ.. ముంబై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో సమంగా నిలిచాడు. ఈ ఏడాది సీఎస్‌కే టైటిల్ గెలిస్తే.. రికార్డు నెలకొల్పుతాడు.

# లోక్‌సభ ఎన్నికలకు ముందే సిఎఎ అమలు

- ఇది ఎవరి హక్కులను హరించేది కాదు
- కేవలం బాధితులకు అండగా నిలచే చట్టం మాత్రమే
- ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారు
- ఈ సారి 370 సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం
- గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10అక్షరం న్యూస్ :

దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఎ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు. పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు. ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరి పౌరసత్వం హరించేది లేదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే అమల్లోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని విభజించినప్పుడు.. మన పొరుగు దేశాల్లో కొందరు క్రైస్తవ మైనారిటీలు మిగిలిపోయారన్నారు. వాళ్లు ఆ దేశాల్లో దౌర్జన్యాలను ఎదుర్కొన్నప్పుడు.. భారత్‌లోకి వాళ్లను ఆహ్వానిస్తామని, పౌరసత్వం కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ.. ఇప్పుడు వాళ్లు వెనకడుగు వేస్తున్నారని, దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు.

# టీమిండియా నయావాల్ రికార్డుల మోత

ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

జైపూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు కెవిన్ (0), హార్విక్ దేశాయ్ (21) తొందరగానే ఔటవగా, ఆ తర్వాత విశ్వరాజ్ జడేజా 22 పరుగులు చేసి వికెట్‌ను సమర్పించుకున్నాడు. ఈ దశలో బరిలోకి దిగిన టీమిండియా నయా వాల్ ఛెతేశ్వర్ పుజారా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆడితూచి బ్యాటింగ్ చేయడంతోపాటు జట్టును తొలి షాక్ నుంచి గట్టెక్కించిన పుజారా.. షెల్డన్ జాక్సన్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 230 బంతులు ఎదుర్కొన్న ఛెతేశ్వర్ పుజారా 9 ఫోర్లతో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. విశేషమేమిటంటే.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చతేశ్వర్ పుజారాకి ఇది 62వ సెంచరీ కావడం గమనార్హం. దీంతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయుల జాబితాలో పుజారా 3వ స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్స్ సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ అగ్రస్థానంలో ఉన్నారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సచిన్, సునీల్ గవాస్కర్ 81 సెంచరీలు చేశారు. 68 సెంచరీలు చేసిన ద్రవిడ్ 2వ స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు ఈ జాబితాలో 62వ



సెంచరీతో పుజారా 3వ స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా (110) సెంచరీ, షెల్డన్ జాక్సన్ (78) అజేయ అర్ధ సెంచరీతో సౌరాష్ట్ర జట్టు 89.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 242 పరుగులు చేసింది. రంజీల్లో పుజరా వరుస సెంచరీలతో దంచి కొడుతోన్నా.. బీసీసీఐ సెలక్టర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో టీమిండియా 5 టెస్టుల సిరీస్‌లో తలపడుతోంది. ఇప్పటికే రెండు టెస్టుల పూర్తయ్యాయి. ఫిబ్రవరి 15 నుంచి 3వ టెస్ట్ మొదలుకానుంది. అయితే, ఈ మూడు మ్యాచ్‌లకు విరాట్ అందుబాటులో లేడు. ఆయన స్థానంలో పుజారాను ఎంపిక చేస్తారని అంతా ఊహించారు. కానీ, తాజాగా భారత స్క్వాడ్‌ను ప్రకటించిన బీసీసీఐ.. మరోసారి ఈ సీనియర్ ప్లేయర్‌కు మొండిచేయినే చూపించింది. చివరి మూడు టెస్టులకు భారత జట్టు..రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, కెఎల్ రాహుల్‌లి, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (కీపర్), కెఎస్ భరత్ (కీపర్), ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజాలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్. సిరాజ్, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్.

# అండర్-19 ప్రపంచ కప్‌లో టీమిండియానే కింగ్

ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా సవాలును ఎదుర్కోనుంది. ఇప్పటి వరకు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్‌ను భారత్ 5 సార్లు గెలుచుకుంది. ఇది కాకుండా టీమ్ ఇండియా 8 సార్లు అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఆడింది. అంటే ఇప్పటివరకు అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ 5 సార్లు గెలుపొందగా, 3 సార్లు ఓటమిని చవిచూసింది. రికార్డు స్థాయిలో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనే ఉద్దేశ్యంతో భారత జట్టు ఆస్ట్రేలియాతో తలపడనుంది. అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2000లో భారత జట్టు తొలిసారి విజేతగా నిలిచింది. ఆ సమయంలో భారత జట్టు కెప్టెన్‌గా మహ్మద్ కైఫ్ ఉన్నాడు. ఆ తర్వాత, టీం ఇండియా అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ 2006 ఫైనల్‌కు చేరుకుంది. అయితే టైటిల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. విరాట్ కోహ్లీ సారథ్యంలోని జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2008ని గెలుచుకుంది. ఆ తర్వాత 2012లో భారత జట్టు మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్ముక్త్ చంద్ పనిచేశాడు. ఇషాన్ కిషన్ నేతృత్వంలోని జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరినా టైటిల్ గెలవలేకపోయింది.

ఆ తర్వాత అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2018లో భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంది. పృథ్వీ షా కెప్టెన్సీలో ఉన్న టీమిండియా ఈసారి ఎలాంటి పొరపాట్లు చేయలేదు. ఈ విధంగా రికార్డు స్థాయిలో నాలుగోసారి భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ 2022లో భారత జట్టు ఐదోసారి విజేతగా నిలిచింది. ఆ సమయంలో టీమ్ ఇండియాకు యష్ ధుల్ నాయకత్వం వహించాడు. అయితే, మరోసారి భారత జట్టు అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి టీమ్ ఇండియా కమాండ్ ఉదయ్ సహారన్ చేతిలో ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్లో భారత జట్టు విజయం సాధిస్తే అది ఆరో టైటిల్‌గా రికార్డులకెక్కుతుంది.

స్క్వాడ్‌లు:

భారత్: ఆదర్శ్ సింగ్, అర్షిన్ కులకర్ణి, ప్రియాంషు మోలియా, ఉదయ్ సహారన్(కెప్టెన్), సచిన్ దాస్, ముషీర్ ఖాన్, అరవెల్లి అవనీష్(కీపర్), మురుగన్ అభిషేక్, రాజ్ లింబాని, సౌమీ పాండే, ఆరాధ్య శుక్లా, అన్ష్ గోసాయి, నమన్ గోసాయి, ధనుష్ గౌడ తివారీ, రుద్ర పటేల్, ప్రేమ్ దేవ్కర్, మహమ్మద్ అమన్, ఇన్నేష్ మహాజన్.

ఆస్ట్రేలియా: హ్యారీ డిక్సన్, హర్జాస్ సింగ్, సామ్ కాన్స్టాస్, హ్యూ వీబ్జెన్(కెప్టెన్), ఆలివర్ పీక్, లాచ్లాన్ ఐట్కెన్(కీపర్), రాఫ్ మాక్‌మిల్లన్, చార్లీ ఆండర్సన్, హర్కీరత్ బజ్వా, మహ్లీ బార్డ్‌మాన్, కల్లమ్ విడ్లర్, ర్యాన్ హిక్స్, టామ్ కాంప్‌బెల్, టామ్ స్ట్రేకర్, ఐడాన్ ఓ కానర్, కోరీ వాస్లీ.

## విరాట్ కోహ్లీ నిర్ణయాన్ని గౌరవిస్తాం: బీసీసీఐ

ఫిబ్రవరి10(అక్షరం న్యూస్ :

ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. ముందే అనుకున్నట్లుగానే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని తాము గౌరవిస్తాం అని బీసీసీఐ తెలిపింది. మొదటి రెండు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ ఎంపికయినా.. ఆపై తప్పుకున్న విషయం తెలిసిందే. దాంతో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ దూరమయ్యాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు విరాట్ కోహ్లీ జట్టుకు ఎంపికయ్యాడు. సిరీస్ ఆరంభ మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు కూడా వచ్చాడు. అయితే అదే రోజు రాత్రి ఇంటికి తిరిగి పయనమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో విరాట్ జట్టు నుంచి తప్పుకున్నాడని బీసీసీఐ పేర్కొంది. చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు కూడా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని బోర్డు పూర్తిగా గౌరవిస్తుందని, పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది. విరాట్ స్థానంలో రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ఉప్పల్ టెస్టులో చోటు దక్కకపోయినా.. విశాఖ టెస్టులో అవకాశం దక్కించుకున్నాడు.ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7 నుంచి ఐదవ టెస్టు ధర్మశాలలో జరగనుంది. తొలి టెస్టులో ఇంగ్లండ్ విజయం సాధించగా.. రెండో మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్-ఇంగ్లండ్ 1-1తో సమంగా నిలిచాయి.

## జి.డి.కె 2 అండ్ 2ఎ ఇంక్లైన్ గనిని సందర్శించిన డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే. శ్రీనివాస్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** ఆర్.జి 1 ఏరియా జి.డి.కె 2 అండ్ 2ఎ ఇంక్లైన్ గనిని శనివారం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్ అండ్ పా) ఎన్.వి.కే. శ్రీనివాస్ సందర్శించి అక్కడ జరుగుతున్న పలు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జీ.డి.కే 2 అండ్ 2ఎ ఇంక్లైన్ గనికి సంబందించిన మ్యాప్ లను పరిశీలించి జీ.డి.కే 2 అండ్ 2ఎ ఇంక్లైన్ గని లోనికి వెళ్ళి పని ప్రదేశాల గురించి పరిశీలించారు. అండర్ గ్రౌండ్ లో పని స్థలలలో జరుగుతున్న పనిని పరిశీలించి భవిష్యత్ లో చేపట్టవలసిన ప్రణాళికల గురించి తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది.బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు,రవాణాకు సంబందించి వివరాలను జిఎం ని అడిగి తెలుసు కున్నారు.కోల్ రవాణ త్వరిత గతిన అయ్యేలా చూడాలని సూచించారు.పని ప్రదేశాలలో తప్పని సరిగా రక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.జి 1ఏరియా జీ.ఎం చింతల శ్రీనివాస్,ఏజంట్ చంద్రశేఖర్ ఏరియ సర్వే ఆఫీసర్ ప్రభాకర్, కాలరీ మేనేజర్ రామస్వామి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, సాంబశివరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేందర్ జన్మదిన వేడుకలు

- ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**వికారాబాద్, ఫిబ్రవరి 10, (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం యువ నాయకుడు మహేందర్ జన్మదినం సందర్బంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న మహేందర్ ఈ సందర్బంగా కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సుధాకర్ రెడ్డి. ప్రత్యేకంగా ఫోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ , విజయ్ కుమార్, నరేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

- ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నాలు జరగలేవని ఎస్సై సాయిబాబు స్పష్టం చేశారు. శనివారం మీడియా తో మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన పుకార్ల పై ఆయన స్పందించారు. ఇలాంటి తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి పుకార్లు నమ్మవద్దని, పిల్లలను కిడ్నాప్ చేసే గ్యాంగ్ లు లేవని, అనుమానస్పదంగా ఎవరు కనబడినా వెంటనే 100 కు సమాచారం అందించాలని కోరారు . పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ప్రజల భద్రతే తమ ధ్యేయంగా పని చేస్తామన్నారు.

## నిరుపేదకు ఆర్థిక సహాయం....

- దాతల సహకారంతో రూ.10వేల చెక్ అందించిన మై వేములవాడ చారిట్రబుల్ ట్రస్ట్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 10 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని కొనాయిపల్లికి చెందిన వేదిరే గణేష్ గౌడ్ అనే యువకుడు హై ఫీవర్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిట్రబుల్ సభ్యులు శనివారం రోజున వారి ఇంటికివెళ్ళి రూ 10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ట్రస్టు సభ్యులు గణేష్ త్వరగా కోలుకుంటారని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, తాళ్ళపల్లి ప్రశాంత్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, తోట రాజు,గొట్టె మనోహర్, చల్లా సత్తయ్య, ఎరువ భూమరాజు, వీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినిని వైరా గ్రేట్ విజన్ ఆదుకోవడం సంతోషకరం..

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపమురళీకృష్ణ

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యంలో శనివారం పెళ్ళి రోజు జరుపుకుంటున్న లయన్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత, డాక్టర్ అవినాష్ ల మొదటి పెళ్ళిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయం తో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని వైరాకు చెందిన గుత్తా శ్రీనిజకు లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం సంతోష కరమన్నారు. ఈ సందర్భంగా దాతలు అయిన శ్రీచరిత అవినాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, రీజనల్ చైర్మన్ లగడపాటి ప్రభాకరరావు , పోతినేని భూమేష్ ,లగడపాటిలక్ష్మీరాజ్యం, తోటకూర శ్రీకాంత్ , వుయ్యూరు రామకృష్ణ , జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.




# రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్షిప్ ఓవరాల్ చాంపియన్గా అదిలాబాద్ జిల్లా ..





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ,ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్షిప్ శనివారం రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.సారంగపాణి ఒలింపిక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా అయన మాట్లడుతూ 33 జిల్లా ల నుండి 800 ఆథ్లెట్ లు పాల్గొని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర్ పోటీలను లాంఛనం ప్రారంభించారు ఈ సందర్భము గా దేశ ప్రతిష్ట ను నిలబెట్టేది క్రిడాకారులు అని తెలిపారు. జిల్లా సిపిఐ కార్యదర్శి శ్రీ షాబిల్ పాషా మాట్లడుతూ ప్రొఫెసరు జయశంకర్ గ్రౌండ్ లూ నిర్వహించటం ద్వరా కార్మిక ప్రాంత క్రీడాకారులు స్ఫూర్తి పొందుతారని ముఖ్యంగా తాంద్రనారాయణ రావు ట్రస్ట్ సభ్యులు స్పాన్సర గా రావటని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిలా అథ్లెటికి అసోసియేషన్ ప్రెసిడెంట్ గొట్టపు రాధాకృష్ణ , సెక్రటరీ కె.మహిధర్ ,ఆర్గనైజింగ్ సెక్రటరి బి.హనుమంత రావు ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ట్రేసర్ రసపల్లి రాజెందర్ ప్రసాద , మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు,



తంద్ర నాగబాబు ,ఇనుగంటి రాము ,ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలంటూ హడావిడి..







- అర్హులైన జర్నలిస్టులకు మొండి చెయ్యి..
- జిల్లా నాయకులకు వినతి పత్రాలను ఇచ్చిన వర్కింగ్ జర్నలిస్టులు.
- నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఎన్నిక జరగదు. ఐ జే యు జిల్లా ప్రధాన కార్యదర్శి.

**అనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 10, అక్షరం న్యూస్:** హనుమకొండ జిల్లా పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలు అంటూ కొంతమంది జర్నలిస్టులు హడావిడి చేస్తున్నారు. జిల్లా యూనియన్ సంఘాలు ఐజేయు, ఎన్ హెచ్ 143, సంఘాల నుండి సభ్యత్వాలు స్వీకరించిన వారికి కూడా చోటు కల్పించకుండా అదేవిధంగా గతంలో పరకాల ప్రెస్ క్లబ్ నుండి సభ్యత్వం తీసుకున్న వారికి కూడా ఓటు హక్కు కల్పించకుండా వారి ఇష్టారీతిన నిర్వహించేందుకు సిద్ధపడ్డట్లు కొంతమంది జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే గతంలో జర్నలిస్టులు పరకాల ప్రెస్ క్లబ్ కు యూట్యూబ్ ఛానల్స్, పిడిఎఫ్ పత్రికల జర్నలిస్టులకు ప్రవేశం లేదంటూ ఏకంగా వాల్ పోస్టర్ రాశారు. అందులో భాగంగా యూట్యూబ్ పిడిఎఫ్ పత్రికల జర్నలిస్టులు ఒక వేదికగా ఏర్పడి డిజిటల్ మీడియా పాయింట్ ఏర్పరచుకొని వార్తలు సేకరిస్తున్నారు. ఈ విధానం కొంతమంది జర్నలిస్టులకు నచ్చక వీరిని ఎలాగైనా ఇబ్బందులకు గురిచేయాలని ఉద్దేశంతో వారికి ఓటు హక్కును కల్పించకుండా అడ్డుకుంటున్నారు అనే ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా హనుమకొండ జిల్లా రెండు యూనియన్ బాధ్యులు చొరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులకు ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించే విధంగా చేయాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. అదేవిధంగా వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు, రెండు యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులకు, పరకాల ప్రెస్క్లబ్లో నిజ నిర్ధారణ కమిటీ వేసి అర్హులైన జర్నలిస్టులకు ఓటు హక్కు కల్పించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా ఐజేయు ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రెస్ క్లబ్ ఎన్నిక వరంగల్ ప్రెస్ క్లబ్ బై లా ను అనుసరించే జరకుంటే దానిని రద్దు చేసి నూతన ఐజేయు కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# యర్రవరంలో బాల ఉగ్రనరసింహ స్వామికి మొక్కులు తీర్చుకున్న... కాంగ్రెస్ నేతలు

- ఎమ్మెల్యేగా మట్టా రాగమయి గెలుపు పట్ల తీర్చుకున్న మొక్కు...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** ఉమ్మడి నల్గొండ జిల్లా యర్రవరం గ్రామంలో కొలువుదీరిన బాల ఉగ్ర నరసింహ స్వామికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ నాయకులు, సత్తుపల్లి సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ ప్రధాన అనుచరులు శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ కు టికెట్ రావాలని మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో టిక్కెట్ రావటంతో పాటు ఎమ్మెల్యేగా మట్టా రాగమయు భారీ మెజార్టీతో సాధించటంతో వారు యర్రవరం వెళ్లి స్వామివారికి మొక్కులను తీర్చుకున్నారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో కాంగ్రెస్, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తారని తెలిపారు. ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరగాలని, స్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వడ్డే రామారావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య ఉన్నారు.

# విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

- పతిపాదనలు సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి.. : పిడిఎస్ యు



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21389కోట్లు) 7.75 శాతం నిధులు కేటాయించి నిరాశపరిచిందని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ఒక ప్రకటన లో తెలిపారు. విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దొఖానే తప్పులను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉన్నది. విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సినటువంటి పరిస్థితి నుండి వైదొలగాలని ఈ బడ్జెట్ లో స్పష్టమైందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించినటువంటి 500 కోట్ల రూపాయలు కనీస సౌకర్యాలకు కూడా సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నా , బడ్జెట్లో వాటికి బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు గత ప్రభుత్వం నోటిమాటకే సరి పెట్టగా, తాజా ఈ బడ్జెట్ లో కూడా వారిలాగా మాటలకె సరిపెట్టేలా సంకేతాలు పంపిస్తున్నారు. ఈ బడ్జెట్లో విద్యారంగా బలోపేతం కోసం విద్యార్థులు మేధావులు ప్రజాస్వామిక వాదులు విద్యారంగా అభివృద్ధి కోసం ఆశించినంత మేరకు కేటాయింపులు జరగలేదని తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుందన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి జరిగిన అన్యాయానికి నిరసనగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ రేపు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**- మిషన్ భగీరథ ఏఈ సాయికృష్ణ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):** వచ్చే వేసవి కాలంలో హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు మిషన్ భగీరథ ఏఈ సాయి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మీడియా తో మాట్లాడుతూ గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పూర్తి స్థాయిలో ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి మొదటి వారంలో భీమదేవరపల్లి మండలంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ, గ్రామ స్థాయి సిబ్బందితో త్రాగునీటి ఎద్దడి పై సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ రాజమల్లారెడ్డి తెలిపారు. వేసవికాలంలో మిషన్ భగీరథ నీళ్లు అందని పక్షంలో, గ్రామాల్లో ఉండే బావులు, బోర్లతో ప్రజలకు త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి....!

**- మండల విద్యాధికారి బన్నాజి**

**- వాణి విద్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 10 (అక్షరం న్యూస్):** వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో గణతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మండల విద్యాధికారి బన్నాజి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో బన్నాజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నైపుణ్యాలను కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటల వైపు ఆసక్తి కనబరచాలని తెలిపారు. అన్ని రంగాలలో రాణిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు అన్వేషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు బద్దం అనంత రెడ్డి, పిల్లి మహేష్, ప్రిన్సిపాల్ రాము, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పత్రాలు అందించాలి..

**- తల్లాడ ఏఈ రాజేష్**



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** గృహజ్యోతి పథకం కింద ఎవరైతే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారో వారి యొక్క దరఖాస్తు వెరిఫికేషన్ కొరకు మా విద్యుత్ సిబ్బంది ఈనెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతి సర్వీస్ వద్దకు వచ్చుచున్నారని, వినియోగదారులందరూ రేషన్ కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, ప్రజాపాలనలో దరఖాస్తు రసీదు, ఫోన్ నెంబరు, విద్యుత్ సర్వీస్ నెంబర్ వివరాలను మా సిబ్బందికి తెలియజేసినట్లయితే సర్వీస్ ధ్రువీకరించబడుతుందని తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ శనివారం విలేకరులకు తెలిపారు. సిబ్బంది వచ్చినప్పుడు మీరు ఇంటి వద్ద లేనట్లయితే ఏవైతే సంబంధిత పత్రాలు జిరాక్స్ కాపీలను మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యుత్ రెవిన్యూ కార్యాలయం బిల్లు వసూల్ కేంద్రం, మల్లారం సబ్ స్టేషన్ వద్ద ఏఇ కార్యాలయంలో ఈ నెల 15 వ తేదీలోగా అందించాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** కేసముద్రం,ఇనుగుర్తి,నెల్లికుదురు మండలాలలోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన నిరుపేద విద్యార్థినిలకు రోటరీ క్లబ్ వరంగల్ వారు అందించిన సైకిళ్లను విలేజ్ కేసముద్రం గ్రామంలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం నాడు తాసిల్దార్ దామోదర్ చేతుల మీదుగా విద్యార్థినీలకు అందజేశారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది నిరుపేద విద్యార్థినిలకు 6,500 విలువగల సైకిళ్ల కు రోటరీ క్లబ్ వరంగల్ వారు 4500 చెల్లించగా రెండు వేల రూపాయలను తొనుపునూరి వెంకటేశ్వర్లు చెల్లించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్వో దామోదర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలకు రోటరీ క్లబ్ వారు సైకిళ్లను అందజేయడం సంతోషకరమన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన తొనుపునూరి వెంకటేశ్వర్లను వారు అభినందించారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలను దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి పరచాలని కోరారు. నిరుపేద విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ వరంగల్ వారికి ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,హరనాథ్,రావుల మురళి,రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులు మామిడాల రమేష్,బండి మన్మోహన్ రెడ్డి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## సిపిఐ(ఎం) నాయకులు పైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి..

**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్..**



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గం పరిధిలోని కారేపల్లి మండల కేంద్రంలో వందలాదిమంది వికలాంగులు, దివ్యంగులు సదరం క్యాంపులో సర్టిఫికెట్లు తీసుకోవడం కోసం స్లాట్ బుకింగ్ కోసం వచ్చిన వారికి స్లాట్ బుకింగ్ చేయకపోవడంతో మండల కేంద్రంలో ఆందోళనకు దిగిన వికలాంగులకు అండగా నిలబడ్డా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు,కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) మండల కార్యదర్శి వై.ప్రకాష్ తదితరులు పైన పోలీసులు అక్రమంగా కేసులు బనాయించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం తెలిపారు. ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న నాయకుల పైన క్రిమినల్ కేసులు పెట్టడం సబబు కాదని, పోలీసు యంత్రాంగం పెట్టిన కేసులను వెంటనే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో ప్రజల పక్షాన పోరాడే వారిపైన కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని గుర్తు చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయడమే నేరంగా పరిగణించడం సరైనది కాదని, నిరసన తెలపడం భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కు అని గుర్తు చేశారు. వికలాంగులకు సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహించాలని ఆయన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**- కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...**



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొ%శీ%గులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... మంచితనం, కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు దయాకర్ రెడ్డి సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా పొంగులేటి పక్షాన దయాకర్ రెడ్డి నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎండి ముస్తఫా పుట్టినరోజు వేడుకలు...



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి ముస్తఫా ఈరోజు పుట్టినరోజు సందర్భంగా స్థానిక 57 డివిజన్లో తలసీమ పిల్లలకు రక్తదాన శిబిరంమరియు కంటి వైద్య పరీక్షలు మరియు దంత వైద్య పరీక్షలు ఉచితంగా పేద ప్రజలకు తన పుట్టినరోజు సందర్భంగా ఈరోజు శ్రీశ్రీ హొటల్ పక్కన ముస్తఫా డివిజన్లో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సెండ్ మేరీ స్కూల్ పిల్లలకు ఉచితంగా దంత వైద్య పరీక్ష మరియు అన్నదాన కార్యక్రమం తన సొంత ఖర్చులతో ఈరోజు నిర్వహించినాడు ఇలా ప్రజాసేవ చేయటం తనకు ఎంతో ఆనందాన్ని ఎండి ముస్తఫా ఈ సందర్భంగా తెలియజేసినాడు భవిష్యత్తులో తన డివిజన్ నే కాకుండా వేరే డివిజన్ ప్రజలకు కూడా ఇలా ఉచిత ప్రజాసేవ మరియు వైద్య సేవలు ఉచితంగా అందరికీ అందిస్తానని ఈ సందర్భంగా ముస్తఫా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ నాయకులు ముస్తఫా సతీమణి రఫీదా బేగం గారు డివిజన్ నాయకులు స్రవంత్ దేవకి స్టాలిన్, ప్రసాద్, శ్రీను, సుభాన్, మౌలాల, నజీర్, తదితరులు పాల్గొన్నారు.





# 16న కొత్తగూడెం పట్టణ బంద్‌ను జయప్రదం చేయండి

**-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజే రమేష్. పిలుపు...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్ :** పట్టణంలో వస్త్ర ,వ్యాపార రంగాలు ,వివిధ రకాల కార్మికులు పనిచేసే వ్యాపార సంస్థల బంద్ సందర్భంగా సహకరించి దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న వస్త్ర వ్యాపార రంగాల ప్రముఖులను కలిసి దేశ వ్యాప్త సమ్మె ఫిబ్రవరి 16న జరగబోతుందని ఆ సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తగూడెం పట్టణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు తాటిపల్లి శంకర్ బాబు, కోదుమురు శ్రీనివాస్ లకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అన్ని రంగాల కార్మికుల వద్దకు వెళ్లి సమ్మెలో పాల్గొనాలని కొత్తగూడెం పట్టణ బందుకు సహకరించాలని కోరారు . కార్మికుల అడ్డాల వద్ద, వివిధ రంగాల కార్మికుల వద్ద, పనిచేసే ప్రాంతాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్లను ఏర్పాటు చేసి సమ్మె విశిష్టతను, కొత్తగూడెం పట్టణ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్న బిజెపి విధానాలను ఎండ గట్టలని అన్నారు. భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కొత్తగూడెం పట్టణ బందులో పాల్గొనాలని కోరారు. ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే , సామాన్యులు జీవించలేని స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బడా కార్పొరేట్ కంపెనీలకు పన్నులలో రాయితీలు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అత్యధికంగా చెల్లించే విధంగా చట్టాలను ఉన్నవారికి చుట్టాలుగా మారుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశాన్ని రక్షించాలంటే దేశంలో ఉన్న పౌరులందరూ ఐక్యంగా బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న సమయంలో ప్రతి వరుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఉద్యోగ కార్మిక సంఘాలు, అఖిలపక్ష పార్టీలు ఐక్యంగా బిజెపికి వ్యతిరేకంగా బంద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఫిబ్రవరి 16న జరిగే బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి వీరన్న ,జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన ఐలయ్య యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 10(అక్షరం న్యూస్ ):**

ఓదెల మండలంలోని మల్లికార్జున స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీట్లు పంపిణీ చేశారు. 2024 -2025 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రజా బడ్జెట్ లో 275891 కోట్లు వ్యవసాయ శాఖ19.746 కోట్లు రైతుల కోసం భారీ బడ్జెట్తో రైతులు సంతోషం పడుతు ఉన్నారని అన్నారు. తెలంగాణలో ప్రజలకు అనుగుణంగా భారీ బడ్జెట్ బడ్జెట్ కృషి చేసిన మన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి బట్టి విక్రమార్క గారికి మంత్రి వర్గ సభ్యులకు మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరామరావు గారికి పెద్దపెల్లి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ , మాజీ ఎంపిటిసి వీరవేణి శంకర్ , కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగపూరి రవి , కర్రె లక్ష్మారెడ్డి , సుచుల సంపత్ , పెండ్యాల సదయ్య , గుజ్జుల పోషాలు , వీరవేణి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ, మాటల గారడీ!

- రైతుకు భరోసా ఏది ?
- సామాన్యులను నిరాశ పర్చారు
- బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వర్‌రావు



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్ ):** అంత ఉరిమి ఉరిమి ఇంతేనా కురిసింది అన్నట్లు ఉంది కాంగ్రెస్? ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్? అని బీఆర్?ఎస్? లోక్? సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వర్? రావు వ్యాఖ్యానించారు. శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్? తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేదని నామ నాగేశ్వర్? రావు పేర్కొన్నారు. వ్యవసాయానికి బడ్జెట్లో రూ.7,085 వేల కోట్లు కోత విధించడంతో రైతాంగం సంక్షోభం ఎదుర్కొంటుందని చెప్పారు. గత బడ్జెట్లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించగా%ౌ% ప్రజా పాలన పేరుతో పరిపాలన ప్రారంభించిన కాంగ్రెస్? ప్రభుత్వం తాజా బడ్జెట్లో కేవలం రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని అన్నారు. రైతుబంధు పథకం పెట్టి, సీఎం కేసీఆర్? మన రాష్ట్ర రైతాంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించారని నామ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్? ప్రభుత్వం%ౌ% రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పారని%ౌ% బడ్జెట్?లో చూస్తే అదేం లేదని ఎత్తి చూపారు. రుణమాఫీ కి నిధులు కేటాయించ లేదన్నారు.వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం%ౌ%. వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ బడ్జెట్?లో ప్రస్తావన లేకపోవడం దారుణమని అభిప్రాయపడ్డారు. రైతులు, సామాన్య ప్రజలను ఈ బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్? రైతును రాజు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తే, రెండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను ఆగం చేసిందని నామ ఆందోళన వ్యక్తం చేశారు.నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌తో ప్రజలకు న్యాయం జరిగింది...

- కాంగ్రెస్ నేత మల్లి బాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** కామేపల్లి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పేద, మధ్య తరగతికి కుటుంబాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నేత మేకల మల్లిబాబు యాదవ్ హర్ష వ్యక్తం చేశారు.ముఖ్యంగా

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయించడం పేద,మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు .అలాగే సాగునీటి రంగానికి, 28,024 కోట్లు, దళితుల సంక్షేమానికి 21 వేల 874 కోట్ల కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులే కొలమానం అన్నారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# లేబర్ కోడ్స్ రద్దు ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం సమ్మె

- జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని శనివారం గోదావరిఖని సీఐటీయూ ఆఫీసులో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.విశ్వనాథ్,టిఎన్టియుసి నాయకులు కంది చంద్రయ్య ,ఐఎఫ్టియు జిల్లా నాయకులు జి.సత్యనారాయణ రెడ్డి, ఏఐఎఫ్ టు యు నాయకులు రాములు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి,అశోక్, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ మూలంగా 8 గంటల పని విధానం 12 గంటలకు పెరుగుతుందని, సమ్మె చేసే హక్కు నిర్వీర్యం అవుతుందని,కనీస వేతనం నిర్ణయించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకోను న్నాయని సంగం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్నారని,పిఎఫ్,పెన్షన్ తదితర సంక్షేమ చర్యలన్నిటిని తొలగిస్తున్నారని,అందుకే కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించాలని,సింగరేణి,ఎన్టీపీసీ,రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులో, పోస్టల్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అమ్మడం మూలంగా రిజర్వేషన్లు రద్దు అవుతాయని, పేద ప్రజలకు అందే సబ్సిడీలు, సంక్షేమం లేకుండా చేస్తున్నారని అన్నారు, అందుకే ఫిబ్రవరి 16న జరిగే దేశభక్తియుతమైన సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల జిల్లా నాయకులు ఎన్, బిక్షపతి,తోకల రమేష్, జనగామ రాజయ్య, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి..

- ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:**దమహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల నుండి కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మాత్రం విద్యార్థులను చిన్న చూపు చూడడం వల్ల డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోయిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదన్నారు. ఇదే అదునుగా కేసముద్రం చుట్టుపక్కల పట్టణాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి వేలకు వేలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఉంచుకొని వారు పై చదువులకు వెళ్లే విధంగా కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చ నాయక్,కేతిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఫైర్ ఇంజన్ నీటితో రాజన్న ఆలయా గోపురాన్ని శుభ్రపరచిన ఫైర్ సిబ్బంది....!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 10 (అక్షరం న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ మందు వచ్చే నెల 8న జరుగనున్న మహాశివరాత్రి జాతరకు రాజన్న ఆలయాన్ని అందంగా ముస్తాబు చేయడానికి శనివారం ఫైర్ ఇంజన్లతో రాజన్న ఆలయ రాజగోపురం తో పాటు, దేవాలయం విమాన గోపురాలను నీటితో శుభ్ర పరిచారు. ఆలయ గోపురాలకు రంగులు వేయడానికి ప్రతి సంవత్సరం ఫైర్ స్టేషన్ సిబ్బంది రాజగోపురం, విమాన గోపురాలు, కోటిలింగాలతో పాటు ఆలయాన్ని నీటితో శుద్ధి చేస్తారు.

## పాత మిట్టపల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి జడ్పీఎస్ హెచ్ హైస్కూల్ నందు 2006- 2007 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని వెంకటగిరి క్రాస్ రోడ్ ఆర్.బి గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి తమ ఆనాటి మధుర జ్ఞాపకాలను స్మృతులను నెమరు వేసుకున్నారు. అందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేడి నాగేశ్వరరావు, యన్నం రామకృష్ణారెడ్డి, పఠాన్ బాజీ ఉపేందర్, నల్లగొండ శంకర్, వేల్పుల అశోక్, ధర్మసొత్తు కృష్ణ, రేష్మ అనురాధ శైలజ అప్పమ్మ నాగమణి ప్రశాంతి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగల హల్ చల్.. తెల్లవారుజామున చోరీ





**ఎఫ్ సి ఐ గౌతమి నగర్ లో ఎటిఎం ధ్వంసం చేసి 27 లక్షల 75,000 చోరీ**

- సిసి ఫుటేజీల ఆధారంగా గాలింపు ముమ్మరం

.జ్యోతి నగర్ ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ సి ఐ గౌతమి నగర్ లో శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దొంగలు రోడ్డు పక్కన ఉన్న ఎస్బిఐ ఏటీఎం లో చొరబడి గ్యాస్ కట్టర్ తో ధ్వంసం చేసి 27, 75,400 రూపాయలను ఎత్తుకెళ్లారు. గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస్ కథనం ప్రకారం గౌతమి నగర్ కాలనీలో గల ఏటీఎం వద్ద శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో జన సంచారం ఎవరు లేకపోవడాన్ని గమనించిన దొంగలు చొరపడ్డారని అన్నారు. చోరీకి పాల్పడ్డ దొంగలు మొదట సీసీ కెమెరాలపై స్ప్రేచల్లడంతో అవి పని చేయకుండా ఆగిపోయాయి. తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్ తో ఏటీఎం కట్ చేసి అందులో గల నగదు 27,75,400 రూపాయలను ఎత్తుకెళ్లినట్లు వివరించారు. సిసి ఫుటేజ్ ఆధారంగా కారులో వచ్చిన దొంగలు గ్యాస్ కట్టర్ తో ఒక్కరే ఏటీఎంలోకి చొరబడి చాకచక్యంగా కట్ చేశారని అన్నారు. మిగతా దొంగలు కారులోనే ఉండి చుట్టుపక్కలను గమనిస్తున్నట్లు తెలిపారు. చోరీ సంఘటన తెలిసిన వెంటనే శనివారం తెల్లవారుజాము నుండి ఏసీపీ తుల శ్రీనివాసరావు తో పాటు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఎన్ టి పి సి ఎస్ ఐ జీవన్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి సిసి ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గంగానగర్ లో కూడా మరో ఏటీఎం చోరీ చేయడానికి వారు ప్రయత్నించినట్టు ఆయన చెప్పారు. కాగా హిటాచి ఏజెన్సీ ప్రతినిధి గాండ్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎన్టిపిసి ఎస్ఐ జీవన్ తెలిపారు. గతంలో ఏటీఎంలో విధ్వంసం ప్రయత్నాలు కొనసాగిన ఏకంగా చోరీ చేయడం మాత్రం ఇదే మొదటిసారి.

## సెలవు అనుకున్నారేమో..?

- 12 దాటిన తెర్చుకొని కార్యాలయం..!
- పత్తాలేని పంచాయతీరాజ్ అధికారులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 10 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి రెండవ శనివారాన్ని వర్కింగ్ డే గా ప్రకటించింది. కానీ పంచాయతీరాజ్ శాఖ అధికారులు సెలవు అనుకున్నారేమో..! సమయం 12 దాటినా కార్యాలయాన్ని తీయలేదు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం శనివారం రోజున 12 దాటిన కార్యాలయం తెర్చుకోలేదు. రెండవ శనివారం అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖల కార్యాలయాలు యధావిధిగా పనిచేయాల్సి ఉంది. ఈ క్రమంలో పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం మాత్రం మూసివేసి ఉండటం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయం మూసి ఉండటం పట్ల పంచాయతీరాజ్ ఏఈ సంతోష్ కుమార్ ను ఫోన్ లో వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు.

# జాతీయరోడ్డుభద్రత మాసొత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

- 40 యూనిట్ల రక్తదానం చేసి మానవత్వా న్ని చాటుకున్న రక్తదాతలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మా సొత్సవాలలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో మండల కేంద్రానికి చెందిన ప్ర జలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించా లని ఉద్దేశంతో రవాణా మరియు పోలీసు వారు సంయుక్తంగా అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒ క్కరి బాధ్యత అని అన్నారు ద్విచక్ర వాహ నదారులు ఎంత దూరం వెళ్తున్నామనే భా వనతో కాకుండా ద్విచక్ర వాహనాన్ని నడు పుతున్నామనే ఆలోచనతో తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ఉపయోగించాలని ఆటో డ్రైవర్లు కొం త డబ్బుకు ఆశపడకుండా పరిమితికి మిం చి ప్రయాణికులను తరలించరాదని సూ చించారు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధన లు పాటిస్తే క్షేమంగా గమ్యస్థానాలకు చేరు తారని సూచించారు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలను నడపరా దని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని త ల్లిదండ్రులకు సూచించారు మైనర్లు వాహ నాలను నడిపినట్లయితే వారి తల్లిదండ్రు లపై కేసులు నమోదు చేస్తామని ఈ సంద ర్భంగా హెచ్చరించారు అవగాహన కార్య క్రమంతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ తరఫున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు రక్త దా తలు 40 యూనిట్ల తమ విలువైన రక్తదా నం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో డి టి ఓ వాణి ఎం వి ఐ శంకర్ నారాయణ ఎ ఎంవి ఐ విద్యాధర్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆర్డిఓ ప్రభాకర్ సిఐ రవీంద్ర నాయక్ తాసిల్దార్ మహేందర్ కు మార్ పట్టణ ఎస్సై బి మహేష్ తదితరులు మండల పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## గృహ జ్యోతి సర్వేను తనిఖీ చేసిన డిఈ...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించడానికి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.ఈ సర్వే కార్యక్రమాన్ని కేసముద్రం మండల కేంద్రంలో శనివారం నాడు డిఈ విజయ్ కుమార్ తనిఖీ చేశారు.అనంతరం డిఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ..ప్రజా పాలనలో గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్తు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందికి విద్యుత్ సర్వీసు నెంబర్,రేషన్ కార్డు,ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్,ప్రజా పాలన దరఖాస్తు రసీదు చూపించి వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,జయంత్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుద్ధ పనులు






**మహబూబాబాద్ జిల్లా గంగారం జనవరి10(అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం బావురుగోండ గ్రామ పంచాయతీ ల ప్రత్యేక అధికారి డిప్యూటీ తహశీల్దార్ బి పద్మావతి అధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రి చూట్టూ పరిసర ప్రాంతం ను చెట్ల తొలగించటం గ్రామ పంచాయతీ లో ఉన్న రోడ్ల ను శుభ్రం చేసి గ్రామ పంచాయతీ సిబ్బంది కి పలు సూచనలు చెప్పడం జరిగింది ఈకార్యక్రమంలో ఎంపిడివో వి అపర్ణ పంచాయతీ కార్యదర్శి వట్టం హితేశ్వర్ ఆసుపత్రి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్లను పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 10/అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం రామగుండం నియోజకవర్గం గోదావరిఖని బీజేపీ జనగామ జోన్ మండలం 30వ డివిజన్ మల్లి ఖార్జున్ నగర్ లో భారత ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్స్ ప్రజలకు పంపిణీ చేశారు.దేశ ప్రధాని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వాటిని వినియోగించుకోవాలని ఇంటింటికి తిరుగుతూ వారికి వివరించడం జరిగింది.అనంతరం నిన్న తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడాన్ని హర్షిస్తూ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి కాలనీ వాసులు సమక్షంలో పాలాభిషేకం నిర్వహించాము దేశంలోని కళ కారులను దేశానికి సేవచేసిన వారందరిని గుర్తించి అత్యున్నత పురస్కారాల ద్వారా వారిని గౌరవిస్తూ మోడి ప్రభుత్వం కృషిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన పివి నరసింహారావు ప్రధాని అయిన కనీసం అప్పటి కాంగ్రెస్ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం వారిని గౌరవించలేదని కానీ మోడీ పేద ధనిక తేడాలేకుండా అందరిని గౌరవిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని ప్రజలకు వివరించడం జరిగింది 30వ డివిజన్ బీజేపీ నాయకులు పంగ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, బీజేపీ జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్ విట్ఠల్ నగర్ జోన్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్ రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,అడ్డగుంట పల్లి జోన్ మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ నాయకులు కుమ్మరి మల్లేష్,నామగిరి బ్రహ్మం,తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 32మంది డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతిలపై బదిలీ

**- రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్**

**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి10,(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఎట్టకేలకు ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.ఆ క్రమంలో చూస్తే..రాష్ట్రవ్యాప్తంగా 32మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఆరోజు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆ తరుణంలో పలువురు అధికారులకు ప్రమోషన్లు సైతం ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.దాంతో మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్‌లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు.ఆ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది.అలాగే మల్టీజోన్-1,మల్టీజోన్-2లో తహసీల్దా ర్లను బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి.అయితే మల్టీజోన్-1లో 84 మంది,మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు ఆ తహసీల్దార్లను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి

**- ఎస్సై బి నరేష్**

**గద్వాల జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి10/అక్షరం న్యూస్:** మండల పరిధిలో పట్టణంలో శనివారం నూతన ఎస్సైగా బి నరేష్ బాధితులు చేపట్టాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంరక్షణ ముఖ్యమని,శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని అలాగే పాత నేరస్థులపై నిఘా ఉంచుతామన్నారు చట్టాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గతంలో శాంతినగర్ లో విధులు నిర్వహించానని అనంతరం వికారాబాద్ లో విధులు నిర్వహించి తిరిగి ఐజకు వచ్చానని తెలిపారు గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది కాబట్టి ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు.



# పెద్దపల్లి జిల్లాలో తీవ్ర విషాదం..

**- కలుషిత ఆహారం తిని ముగ్గురు ఇటుక బట్టి కార్మికులు మృతి**
**-19 మందికి అస్వస్థ**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 అక్షరం న్యూస్:** ఓ ఇటుకల బట్టీ కార్మికులు కలుషిత ఆహారం తినడం తో ముగ్గురు మృతి చెందగా మరో 19 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ విషాద సంఘటన పెద్దపల్లి జిల్లాలో గౌరెడ్డి పేట లో చోటు చేసుకుంది. అస్వస్థతకు గురైన కార్మికులను హుటాహుటిన వివిధ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు మృత్తివాత పడగా , మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నట్లు తెలుస్తుంది. మృతులు ఓడిషా కు చెందిన కార్మికులుగా స్థానికులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపెల్లి జిల్లా గౌరెడ్డి పేట ఎమ్మెస్సార్ ఇటుకబట్టి లో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు మృతి చెందారు.. శుక్రవారం మధ్యాహ్నం కలుషిత ఆహారం తినడంతో కార్మికుల తీవ్ర అస్వస్థకు గురికాగా, ఇటుక బట్టిల యజమాన్యం పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు..ఫుడ్ పాయిజన్ విషయాన్ని దాచి విష జ్వరాలు అని ఇటుకబట్టి యజమాన్యం డాక్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో పరిస్థితి విషమించి శుక్రవారం ఒకరు, శనివారం ఇద్దరూ మృతి చెందారు.మరో నలుగురు కార్మికులు సీరియస్ కండిషన్లో ఉన్నారు. కార్మికులు ఒడిస్సా రాష్ట్రానికి చెందినవారు. చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు చంద్రశేఖర భారీహ, లలితా మాజీలు తో పాటు మరొకరు చెందారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 13మంది చికిత్స పొందుతుండగా, వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటుక బట్టి యజమాని నిర్లక్ష్యం వల్లే కార్మికులు మృతి చెందడంతో పాటు అస్వస్థతకు గురయ్యారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బసంత్ నగర్ ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పేదలు నిర్మించుకున్న ఇండ్లను కాపాడుతామని హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్‌కి కృతజ్ఞతలు





**జ్యోతి నగర్ ఫిబ్రవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంగా నగర్, జంగాల పల్లి, ఇందిరమ్మ కాలనీ, పి.కె.రామయ్య కాలనీ లలో ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 600 మంది ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకుని సంవత్సర కాలంగా నివాసం ఉంటున్నారు. ఇట్టి ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూల కంటి రంగారెడ్డి నాయకత్వంలో బొజ్జ బిక్షమయ్య వై యాకయ్య తదితరులు మంత్రి శ్రీధర్ బాబు ని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ని హైదరాబాదులో కలిసి విజ్ఞప్తి చేశారు. వారు వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి ఆ గుడిసెలను కాపాడాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కి శాసనసభ్యులు మక్కాన్ సింగ్ కి వందలాది గుడిసె వాసులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శ్రీధర్ బాబు ని, మక్కాన్ సింగ్ నీ కలిసిన బృందంలో వెల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, వి.నాగమణి,దీప,కల్పన,భవాని,భాగ్య లక్ష్మి,గీతాంజలి,సురేష్, తిరుపతి,సురేందర్, క్రాంతి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 10 (అక్షరంన్యూస్):** పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేనల్లుడు తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో డిసిసిబి డైరెక్టర్ పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లిబాబు యాదవ్, మేకపోతుల మహేష్ భారీ కేక్ కట్ చేసి దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి మంత్రి తరపున ఆందోళన పడవద్దు అని మనోధైర్యం, ఉత్సాహం కల్పిస్తూ, క్యాంప్ఆఫీస్ కే పరిమితం కాకుండా, శీనన్న సమయానుకూలంగా లేనప్పుడు గ్రామాలకు సైతం వెళ్లి కార్యకర్తల సమస్యను పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్న దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. క్యాంప్ ఆఫీస్ కి వచ్చి ప్రజలు చెప్పుకుంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి కి తెలియజేస్తూ, మా అందరి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని కార్యకర్తలు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మేకల మహేష్ బాబు, బండి ఉపేందర్, ధరావత్ హరిశ్చంద్ర, జక్కంపూడి వెంకటేశ్వర్లు బండి లక్ష్మీ నర్సు,మొగిలి శ్రీను బండి వీరన్న, జలగం శ్రీను పిచ్చయ్య, చల్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో పాత బస్టాండ్..






**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 10( అక్షరంన్యూస్):** నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు,ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఖమ్మం పాత బస్టాండులో అవరణలో ఏర్పాటు చేసిన తొమ్మిది సీసీ కెమెరాలను ఆర్టీసీ డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ రావు తో కలసి టౌన్ ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాత బస్టాండు పరిసరాలలో నేరాలతో పాటు అసాంఘీక కార్యకాలాపాలపై నిఘా పెట్టేందుకు ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నేరాలు జరిగిన సందర్భాలలో పోలీస్ దర్యాప్తుకు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలోఎంతోగానో దోహదపడుతుందన్నారు. ప్రధానంగా సీసీ కెమెరాలు వుంటే నేరస్థులు దొంగతనాలు చేసేందుకు వెనకడుగు వేస్తారని తెలిపారు. ప్రయాణికులు సైతం తమ బ్యాగ్ లు, విలువైన వస్తువులతో నిర్భయంగా ప్రయాణం చేస్తారని అన్నారు.

మాదక ద్రవ్యాలు, గంజాయిని అరికట్టడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు .